ప్రజాశక్తి

ఆదివారం 4 ఆగస్టు 2024   8 పేజీలు

గుంటూరు   పల్నాడు

దినదిన గండం

చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు, తొలగింపులు

నోటీసులు కూడా లేకుండా ఉద్వాసన - రేపు కలెక్టరేట్ల వద్ద నిరసనలు

తక్షణమే వేధింపులు, తొలగింపులు ఆపాలి

గుంటూరు, పల్నాడు జిల్లాల సిఐటియు నేతలు దండా లక్ష్మీనారాయణ, ఎస్ ఆంజనేయులు నాయక్

ప్రజాశక్తి-గుంటూరు

నరసరావుపేట మున్సిపల్ అతిథి గృహం వద్ద కార్మికులు, నాయకుల నిరసన

మా ప్రభుత్వం వచ్చింది.. మా ఇష్టం వచ్చిన వారిని నియమించుకుంటాం.. మీరు రాజీనామా చేయండి.. ఇవి చిరుద్యోగులపై రాజకీయ నాయకుల ఒత్తిళ్లు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని వివిధ స్కీమ్‌లను ప్రజల వద్దకు తీసుకెళుతున్న అంగన్‌వాడీలు, యానిమేటర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశా వర్కర్లు ఇతర అనేక విభాగాల స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులపై వేధింపులు పెరుగుతున్నాయి. గుంటూరు, పల్నాడు జిల్లాలో పెద్ద ఎత్తున స్కీమ్ వర్కర్లను బలవంతపు రాజీనామాలు చేయించారు. కొందరికి కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండానే ఉద్వాసన పలుకుతున్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా చిరుద్యోగులకు వేధింపులు తప్పట్లేదు. స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకపోవటంతో వారిని ఎడాపెడా తొలగించి, అధికార పార్టీకి చెందిన వారిని నియమించు కోవాటానికి పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగు తున్నాయి. అధికార పార్టీ ఎమ్మెల్యే నుండి జాబితా రావటం ఆలస్యం అధికారులు అమలు చేస్తున్నారు. ఒకవైపు తాము కక్షసాధించే ప్రభుత్వం కాదని చెబుతూనే మరోవైపు వేధింపులకు పాల్పడు తున్నారు. ఈ నేపథ్యంలో చిరుద్యోగులపై వేధింపులను నిరశిస్తూ ఈనెల 5న కలెక్టరేట్ల వద్ద సిఐటియు నిరసనలకు పిలుపునిచ్చింది.

గుంటూరు జిల్లాలో ఇప్పటికే అనేక మంది స్కీమ్ వర్కర్లను తొలగించారు. మరికొందరి జాబితాలు సిద్ధం చేశారు.నేరుగా అధికార పార్టీ నాయకులు అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి బెదిరిస్తున్నారు. ముఖ్యంగా ఆయాలను విధుల నుండి తప్పుకోవాలని ఒత్తిడి చేసు _న్నారు. తాడికొండ, తుళ్లూరు, ఫిరంగిపురం, మేడికొండూరు

2లో

జిల్లా సమగ్రాభివృద్ధికి సహకారం

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

స్థాయి సంఘ సభ్యులుగా నూతన ఎమ్మెల్యేలు, ఎంపిలు ఏకగ్రీవంగా ఎన్నిక

8లో

సాగర్ కు భారీగా వరద నీరు

566 అడుగుల వద్ద నీటిమట్టం

ప్రజాశక్తి-విజయపురిసౌత్ : నాగార్జునసాగర్ జలాశయంకు వరదనీటి ప్రవాహం కొనసాగుతోంది. భారీవరద వస్తుండడంతో నాగార్జునసాగర్ నీటిమట్టం శనివారం సాయంత్రానికి 566 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగు సాగర్ జలాశయానికి ఎగువనున్న శ్రీశైలం జలాశయం నుండి మూడు 3,03,741 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. నాగార్జునసాగర్ జలాశయం నుండి దిగువకు 39,741 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. కుడి కాలువకు 6660 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 3374 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 27,507 క్యూసెక్కులు, ఎస్ ఎల్ బి సి 1800 క్యూసెక్కులు, ఎల్.ఎల్.సి 400 క్యూసెక్కులు, పూర్తి నేటి విడుదల 39,741 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుంది. శ్రీశైలం జలాశయం పది గేట్లు 20 అడుగుల ఎత్తు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

విభజన చట్టం అమలులో కేంద్రం వైఫల్యం

ప్రజాశక్తి-గుంటూరు

'విభజన చట్టం-రాష్ట్ర పునర్నిర్మాణం, రాజ్యాంగం ప్రకారం కేంద్రం బాధ్యత" అనే అంశంపై రాజ్యాంగ చర్చావేదిక ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేటలోని బాలానంద కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాన వక్తలుగా ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు, హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ చర్చావేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్ సమావేశాన్ని ప్రారంభిస్తూ తమ సంస్థ లక్ష్యం యువతలో రాజ్యాంగంపై అవగాహన కల్పించడం, తద్వారా స్వాతంత్ర సమరయోధుల కలలు నిజం చేయటమేనని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత కాగా గ్రాంటుగా ఇవ్వాల్సిన రూ.15వేల కోట్లు రాజధానికి అప్పుగా ఇస్తామని ప్రకటించారని విమర్శించారు.నర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలవరం పూర్తి స్థాయిలో పునరావాస ఖర్చులు కేంద్రమే నిర్మించాలనేది విభజన చట్టంలో ఉందని, కానీ నిర్వాసితుల అంశాన్ని కేంద్రం పట్టించుకో వట్లేదన్నారు. జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మాట్లా డుతూ విభజన హామీల అమలుకు ప్రజా సంఘాలు ఐక్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి తేవాలన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి మాట్లాడుతూ విభజన నాటికి దక్షిణాదిన అగ్రభాగాన ఉన్న ఏపి తలసరి ఆదాయం ఏక పక్ష విభజన కారణంగా అట్టడుగు స్థానానికి పడిపోయిందన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోవటంలో కేంద్రం శ్రద్ధ చూపట్లేదన్నారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది ఉమేష్ చంద్ర, రైతు ఉద్యమ నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్, డాక్టర్ టి.సేవాకుమార్, కిలారి రాజన్‌బాబు, కొండా శివరామిరెడ్డి, వ్యవసాయ ఆర్థిక వేత్త జొన్నలగడ్డ రామారావు, వివిధ రంగాల మేధావులు చర్చలో పాల్గొన్నారు.

9న కులగణన కోసం జంతర్‌మంతర్‌లో ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ స్థాయిలో సమగ్ర కులగణన చేపట్టాలని కోరుతూ అన్ని ఓబీసీ సంఘాలు, కుల సంఘ నాయకులందరూ ఈనెల 9న ఛలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా జంతర్‌మంతర్‌లో ఒక్కరోజు ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలిపారు. స్థానిక చుట్టుగుంటలోని రాష్ట్ర యువజన సంఘ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని చెప్పారు. దేశ జనాభాలో 54 శాతానికి పైగా ఉన్న బలహీన వర్గాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి ముడిపడి ఉందని, అందుకు జాతీయ స్థాయిలో జనగణనతోపాటు, సమగ్ర కుల గణన చేపట్టాలని అన్నారు. బీసీ సంక్షేమ సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పరచాలన్నా, ఓబీసీ సబ్ ప్లాన్, బడ్జెట్లో జనాభా దామాషా మేరకు కేటాయింపులు జరపాలన్నా, ముందుగా దేశంలో ఉన్న ఓబీసీ కులాల జనగణన తెలియాల్సి ఉందన్నారు.కావున అందుకోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, నాయకులు ఉప్పాల రాజ్‌కిరణ్, ముప్పాన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో కార్గిల్ విజయ్ దివస్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట లోని సెయింట్ ఆన్స మహిళా కళాశాలలో కార్గిల్ విజయ్ దివస్ 25 సంవత్సరాలు అయిన సందర్భంగా ఎపి అండ్ తెలంగాణ డైరెక్టరేట్ వారు కార్గిల్ నుండి తీసుకొచ్చిన మట్టిలో మొక్కలు అమర్చి దానిని 10(ఎ) ఆంధ్రా గరల్స్ బెటాలియన్‌కు అందజే శారు. 10 ఆంధ్రా గరల్స్ బెటాలియన్ ఆడామ్ ఆఫీసర్ మేజర్ అవినాషి పట్వాల్, కళాశాల ప్రిన్సిపాల్ రెవ.సిస్టర్ సంధ్య, అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్ కె.సుస్మిత, ఎన్‌సిసి క్యాడెట్లు, అధ్యాపకులు కళాశాల ప్రాంగణంలో కార్గిల్ స్మారక చిహ్నంగా మొక్కను నాటారు.

దినదిన గండం

(మొదటి పేజీ తరువాయి)

మండలాల పరిధిలో వెలుగు యానిమేటర్లను 12 మందిని తొలగించారు. ఇంకా వట్టిచెరుకూరు, కాకానిలో తొలగిం చటానికి పెద్ద ఎత్తున జాబితాలు సిద్ధం చేశారు. ఫిరంగిపురంలో పోలీసుల్ని పెట్టి తొలగించారు. యానిమేటర్‌కు సంబంధించిన బంధువులు ప్రతిపక్షాల్లో ఉన్నాగానీ, వారి ఉద్యోగాలు తొలగిస్తున్నారు. మమ్మల్ని తొలగించాల్సిన అవసరం లేకుండా కొత్త యాని మేటర్లను నియ మించుకోవటానికి వీలుగా వారికి డ్వాక్రా గ్రూపులు ఇస్తామని చెప్పి నా వినకుండా తొలగిస్తున్నారని వాపోతున్నారు. చేబ్రోలు, కొల్లూరు మండలాల్లో మధ్యాహ్న భోజనం కార్మికులు 9 మందిని తొలగించారు. చేబ్రోలు మండలం, గుండవరంలో పంచాయతీ వర్కర్లు ముగ్గుర్ని తొలగించారు. ఎలక్ట్రిసిటీ శాఖలో, వట్టిచెరుకూరులో పనిచేస్తున్న స్విఫ్ట్ ఆపరేటర్ రామ చంద్రరావును తొలగించారు. తొలగింపునకు గురైన వారిలో కనీసం ఎవరికీ నోటీసులు లేవు. శనివారం పెదకా కానిలో కూడా ఒక యానిమేటర్‌ను తొలగించటానికి ఆఫీసుకు రావాలని పిలిచినట్లు తెలిసింది. ఎమ్మెల్యేలు లిస్టు ఇవ్వటం అధికారులు తొలగించటం. ఎప్పుడు ఉద్యోగం పోతుందో తెలియక దినదిన గండంగా జీవిస్తు న్నారు.

పల్నాడు జిల్లాలో పెద్ద ఎత్తున అధికార పార్టీ నేతలు బలవంతపు రాజీనామాలు చేయిస్తున్నారు. తొలగిస్తే కోర్టుకు వెళతారనే భావనతో రాజీనామా చేసే విధంగా ఒత్తిడి చేస్తున్నారు. నాదెండ్ల, నర్సరావుపేట, మాచర్ల ప్రాజెక్టుల పరిధిలో ఇప్పటికే 6గురు అంగన్‌వాడీలతో రాజీనామా చేయించారు. అలాగే జిల్లాలో 60 మందిని యానిమేటర్లను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే తొలగించారు. మధ్యాహ్న భోజనం కార్మికులు పెద్ద సంఖ్యలో ఆగిపోయారు. మున్సిపాల్టీ, బిసి వెల్ఫేర్ హాస్టల్స్‌లో పనిచేసే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని ఆగమని ఒత్తిడి చేస్తున్నారు. నర్సరావుపేట మున్సిపాల్టీలో 50 మందిని ఆగిపోమని ఫోన్లు చేస్తున్నారు. గంగన్నపాలెంలో అంగన్‌వాడీ టీచర్‌ను రాజీనామా చేయాలని అంగన్‌వాడీ కేంద్రం బయటికి లాగి కొట్టారు. రాజీనామాలు చేయకపోతే కుటుంబ సభ్యులపై దాడి చేస్తామని, పోలాలకు నీళ్ల ఆపుతామని రకరకాల రూపాల్లో బెదిరిస్తున్నారు.దీంతో గత్యంతరం లేక కొంత మంది ఉద్యోగాలు ఒదులుకుంటున్నారు. ఇలాంటి ధోరణి ఎప్పుడూ లేదని స్కీమ్ వర్కర్లు వాపోతున్నారు. పని బాగో లేకపోతే తొలగించటం వేరు. కానీ ఎలాంటి కారణం లేకుండా తొలగించటం చర్చనీయాంశంగా మారింది. మరికొన్ని చోట్ల రాజీనామా చేయకపోతే పోటీ కార్మికుల్ని పోటీ పెడుతున్నారు. కొత్త వారిని నియమించటానికి నోటిఫికేషన్ ఇచ్చి నిబంధనల ప్రకారం నియామకం చేపట్టాలి. కానీ ఆవిధంగా కాకుండా పోటీ కార్మికులతో పనిచేస్తూ ఉన్న వారికి పొగపెడుతున్నారు.

తక్షణమే వేధింపులు, తొలగింపులు ఆపాలి

డి.లక్ష్మీనారాయణ, సిఐటియు గుంటూరు జిల్లా అధ్యక్షులు

చిరుద్యోగులకు అండగా ఉంటుందనే ఆశతో గెలిపించుకున్న వారిపై వేధింపులకు పాల్పడటం సరికాదు. ఇప్పటికే తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకొని, ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలి. ప్రభుత్వాలు మారినప్పుడుల్లా ఈ విధంగా వేధిస్తూ తీవ్ర మానసిక వేదనకు గురి చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వారిపై రాజకీయ వేధింపులు తగదు.

ఇంత దారుణం ఎప్పుడూ లేదు

ఎస్.ఆంజనేయులు నాయక్, సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి

గతంలో ఎప్పుడూ ఇంత దారుణంగా వేధింపులు లేవు. రాజీనామా చేయకపోతే కుటుంబ సభ్యులపై దాడులు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఎలాంటి తప్పులు లేకపోయినా తొలగిస్తున్నారు. యానిమేటర్లకు నోటీసులు కూడా ఇవ్వకుండానే తొలగించారు. ఎన్నికలకు ముందు అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, ఇతర స్కీమ్ వర్కర్ల ఆందోళనల వద్దకు వచ్చి మద్దతు తెలిపిన వారు ఇప్పుడు వేధింపులకు పాల్పడుతున్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు సరికాదు.తక్షణమే మానుకోవాలి.

మెరుగైన వైద్య సేవలు అందించాలి : వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైద్యులు పేదలకు మెరుగైన వైద్య సేవలందించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కోరారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి శుశృత హాలులో వివిధ విభాగ అధిపతులతో మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, సత్యకుమార్ శనివారం సాయంత్రం సమావేశం అయ్యారు. ఎంతో మంది పేద వారు ఆస్పత్రికి వస్తున్నారని వారికి తగిన సేవలు అందించాలని సత్యకుమార్ కోరారు. ప్రభుత్వ వైద్యుల పట్ల ప్రజల్లో గౌరవ భావం మరింత పెరిగే విధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో డాక్టర్ నవ్వుతూ మాట్లాడాలని, అలాంటప్పుడే వైద్య సేవలు పొందేందుకు రోగులు ముందుకు వస్తారని సూచించారు. ఆసుపత్రుల్లో చిన్నపాటి ఒడిదుడుకులు వున్నప్పటికి వాటిని అధిగమించి డాక్టర్లు సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఫ్యాకల్టీ వున్న ప్రాంతంలో ఆసుపత్రులకు సమస్య వుండకూడదన్నారు. ఆసుపత్రిలోని సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్యులు తమ వృత్తిలో జవాబుదారితనం పెంచుకోవాలన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ నాట్కో నేతృత్వంలో నిర్వహిస్తున్న కాన్సర్ హాస్పిటల్ చాలా చక్కగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలోఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్ళతామని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యులు ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ వైద్యులకు కూడా ఎయిమ్స్ వంటి సంస్థల్లో పనిచేసే వైద్యులతో సమానమైన వేతనాలు అందించడం జరుగుతున్నదని తెలి పారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చుట్టు ప్రక్కల జిల్లాల నుండి అధిక సంఖ్యలో వైద్య సేవలకై వస్తున్నందున వైద్యులు , వైద్య సిబ్బంది రోగులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. రోగులకు ఉత్తమ సేవలు అందించేందుకు మధ్యాహ్నం 2.30 నుండి 4 గంటల వరకు ఓ.పి లు నిర్వహించి వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఆసుపత్రులకు మరింత మెరుగైన మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఎసి మిషన్‌లు అందజేత :గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి పలు జాతీయ బ్యాంకులు సీఎస్ఆర్ నిధులతో సమకూర్చిన 20 ఏసీలను కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , జిల్లా కలెక్టర్ ఎస్ . నాగలక్ష్మీ శనివారం సాయంత్రం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రికి అందించారు. మంత్రి పెమ్మసాని సూచన మేరకు ఇటీవల జిల్లా బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి రాష్ట్రంలోని పేద ప్రజలకు అత్యున్నతమైన వైద్య సేవలను అందిస్తున్న గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి బ్యాంకర్లు సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ఏసీలు అందించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ ను ఇతర బ్యాంకుల ప్రతినిధులను కోరారు. దీనికి స్పందిస్తూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఐదు ఏసీలు, ఇండియన్ బ్యాంకు వారు ఐదు ఏసీలు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు వారు నాలుగు ఏసీలు ,బ్యాంక్ ఆఫ్ బరోడా వారు మూడు ఏసీలు, ఐసిఐసిఐ బ్యాంకు వారు మూడు ఏసీలు మొత్తం 20 ఏసీలను గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రికి అందించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నసీర్, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గళ్ళా మాధవి, తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజిఎం ఎస్ జవహర్ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు విఆర్ఎల వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

గ్రామ రెవెన్యూ సహాయకులు (విఆర్ఎ) జాబ్‌చార్టు నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళ డ్యూటీలు చేయాలని గత నెల 21వ తేదీ సిసిఎల్ఎ కార్యాలయం నుంచి జిల్లా అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని విఆర్ఎల సహాయకుల సంఘం (సిఐటియు) నాయకులు వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. ఆ మేరకు శనివారం తాడేపల్లి డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నెలకు కేవలం రూ.11 వేలు మాత్రమే జీతం తీసుకుంటున్న తమను రాత్రిపగలు తేడా లేకుండా డ్యూటీలు చేయమనడం సరైనదికాదని పేర్కొన్నారు. తెలంగాణలో అమలవుతున్న విధంగా పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అటెండర్, వాచ్‌మెన్, విఆర్ఒ, రికార్డు అసిస్టెంట్, డ్రైవర్, స్వీపర్ తదితర ఖాళీ పోస్టుల్లో అర్హులైర విఆర్ఎలను నియమించాలని కోరారు. ప్రస్తుతం 30 శాతం ఉన్న ప్రమోషన్ సౌకర్యాన్ని 70 శాతంగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు సాంబశివరావు, రామారావు, వెంకట్రావు పాల్గొన్నారు.

తాడేపల్లిలో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి - తాడికొండ

రాత్రి వేళల్లో వీఆర్ఏలకు డ్యూటీలు చేయాలని ఒత్తిడి చేయడం దారుణమని సిఐటియు మండల కార్యదర్శి ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు, రైతు సంఘ నాయకులు చింతల భాస్కరరావు శనివారం కోరారు. మండలంలో ఎంతోకాలంగా పనిచేస్తున్న వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ నాసరయ్యకు అందజేశారు. కార్యక్రమంలో నూతక్కి సాంబశివరావు,కుమారి,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -మేడికొండూరు

వీఆర్ఏలకు రాష్ట్ర ప్రభుత్వం నైట్ డ్యూటీ వేయాలని ఇచ్చిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షులు వడ్డే బాజీ బాబు అన్నారు . ఈ సందర్భంగా పలు రకాల డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రాన్ని శనివారం మండల తాసీల్దార్ పద్మనాభుడికి విఆర్ ఎలా సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా బాజీ బాబు మాట్లాడుతూ గడిచిన ఆరు సంవత్సరాలలో వీఆర్ఏలకు ఒక్క రూపాయి జీతం పెరగపోగా, ఇలాంటి డ్యూటీలు వెయ్యడం వీఆర్ఏ రూల్స్ కు వ్యతిరేకం అని అన్నారు. తెలంగాణలో అమలవుతున్న విధానంగా వీఆర్ఏలకు పే స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న నైట్ వాచ్మెన్ రికార్డ్ అసిస్టెంట్, డ్రైవర్ అటెండర్ పోస్టులను అర్హులైన వీఆర్ఏల చేత వెంటనే భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్ర మండల అధ్యక్షులు రవీంద్రబాబు, కార్యదర్శి తాడిగిరి పాపయ్య రాజు, జేమ్స్, కుమారి, మాధవి, శ్రీను, మేరమ్మ, అల్లా బక్షుల, సలోమాను, వినోద్, సుభాని, జాన్ పీరా, కృష్ణారావు, సుధీరు, పాల్గొన్నారు.

అవమానం తట్టుకోలేక ఒకరు ఆత్మహత్య

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్ళారని అవమానంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలో శనివారం చోటు చేసుకుంది.కుటంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ శివారు ప్రాంతంలోని ఆదర్శ కాలనీ నందు నివాస ముంటున్న పెంద్ర ముసలయ్య,నాగరాజులపై రాజు పాలెం మండలం కొండమోడు గ్రామానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి తనకు సంబందించిన జీవాలు(పందులు) దొంగతనం చేశారని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో శనివారం పెంద్ర ముసలయ్య(40), నాగరాజులను పోలీసులు శనివారం విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్ళారని, విచారణలో ముసలయ్య, నాగరాజులు ఇద్దరు దొంగతనం చేయలేదని తేలడంతో పోలీసులు వారని ఇంటికి పంపించారని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు పిలిపించారనే అవమానంతో ముసలయ్య పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని వారు తెలియ జేశారు.ఈ విషయంపై స్థానిక సిఐ వెంకట్రావ్‌ని వివరణ కోరగా ఫిర్యాదు మేరకు వారిని విచారణకు పిలింపిం చామని, తమ విచారణలో వారు నేరం చేయలేదని తేలడంతో వదిలేశామని తెలిపారు. ముసలయ్య ఆత్మహత్య చేసుకున్నాడా లేక సాధరణ మరణం చెందాడని వివరాలు సేకరిస్తున్నామని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్య శాలకు తరలించామని పోస్టుమార్టం రిపోర్డు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని చెప్పారు. మృతి చెందిన ముసలయ్యకు భార్య, ముగ్గరు పిల్లలు ఉన్నారు.

సాగు నీటిని విడుదల చేయండి

ప్రజాశక్తి-మాచర్ల :నాగార్జునసాగర్ కుడికాలువ ద్వారా వెంటనే సాగు నీటిని విడుదల చేయాలని సిపిఐ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యా లయంలో ఆయన మాట్లాడుతూ వేగంగా ఎగువ నుండి నీటి ప్రవాహం వచ్చి సాగర్‌కు చేరుతుందన్నారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్య

ప్రజాశక్తి-చేబ్రోలు

మల్లారం శివకృష్ణ

శుక్రవారం రాత్రి ఓ యువకుడు మామిడి తోటలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన దుర్ఘటన చేబ్రోలులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మృతుడు పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం గణపవరానికి చెందిన మల్లారం శివకృష్ణ (35)కు భార్య, చదువు కుంటున్న ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. ఆరేళ్ల క్రితం బతుకుదెరువు కోసం చేబ్రోలు వచ్చిన అతను ఆటో డ్రైవర్‌గా జీవనం గడుపు తున్నాడు. చేబ్రోలు జిబిసి ప్రధాన రహదారి పక్కన ,అప్పాపురం కెనాల్ వంతెనకు దగ్గర్లో జరిగిన ఈ ఘటన శనివారం స్థానికంగా ప్రజల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. మెయిన్ రోడ్ ప్రక్కనే కావడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమా చారం ఇవ్వడం జరిగిందని ఎస్ఐ పి మహేష్ కుమార్ తెలి పారు. సంఘటనా స్థలానికి చేరుకొని, చెట్టుకు వేలాడు తున్న మృతదేహాన్ని పరిశీలించామని, మృతదేహాన్ని గుంటూరు జి జి హెచ్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. స్వగ్రామం గణపవరంలో చేసిన అప్పుల బాధతో గత ఆరు సంవత్సరాలుగా భార్యాబిడ్డలతో సంబంధం లేకుండా శివకృష్ణ చేబ్రోలు నివాసం ఉంటున్నట్లు ఎస్ఐ చెప్పారు. మృతుని భార్య మల్లవరం పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శివకృష్ణ మృతికి కారణాలు పోలీసుల దర్యాప్తులో తేడాల్సి ఉంది.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి- వినుకొండ

నూజెండ్ల మండలంలో భూమాయ పాలెం గ్రామ సమీపంలో శని వారం లారీ లో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఐనవోలు పోలీసులు పట్టుకున్నారు. లారీ డ్రైవర్ పారిపోవడంతో రేషన్ బియ్యాన్ని ఎవరు వద్ద కొనుగోలు చేశారు ఎక్కడకు తరలిస్తున్నారో సమాచారం తెలియాల్సి ఉందని లారీ డ్రైవర్ పారిపోవడంతో లారీని స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించటం జరిగిందని దీనిపై సమగ్ర విచారణ జరిపి బియ్యం అక్రమ దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఐన వోలు పోలీసులు తెలిపారు.

ప్రజాశక్తి-ప్రత్తిపాడు : ప్రత్తిపాడు నియోజక వర్గంలోని వట్టిచెరుకూరు మండలం అనంతపురంపాడు శ్రీవల్లి రైస్ మిల్ నందు అక్ర మంగా నిల్వ ఉన్న 541 బ్యాగ్స్ రేషన్ బియ్యముతో పాటు 96 బ్యాగుల నుక బియ్యం అధికారులు శనివారం పట్టు కున్నారు.ప్రత్తిపాడు సీఎస్‌ఓటీ పద్మజా, పోలీసులు,రెవెన్యూ సమక్షంలో శనివారం దాడులు నిర్వహించారు. సుమారు మూడున్నర టన్నులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ప్రజాశక్తి -మేడికొండూరు: మండలంలోని పేరేచర్ల లోని శ్రీనివాస రైస్ ట్రేడర్స్ మిల్లులో శనివారం మేడికొండూరు తహశీల్దార్ పద్మనాభుడు, సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, వీఆర్వోలు సం యుక్తంగా తనిఖీ చేశారు. మిల్లులో 623 క్వింటాళ్ల బియ్యం గోతాలను కనుగొన్నారు. వాటి నమూనాలు సేక రించారు. ధాన్యం బియ్యంలో పిడిఎస్ కల్తీ ఉం దేమో అని అను మానంతో సేకరించిన నమూ నాలను ప్రయోగశాలకు పంపించి నట్లు పద్మ నాభుడు విలే కరులకు తెలిపారు. నమూనా రిసల్ట్ తేలే వరకు మిల్లును తాత్కా లికంగా సీజ్ చేస్తు న్నట్లు, బియ్యం గోదాలను రెవిన్యూ స్వాధీనంలో ఉంచు కుంటు న్నట్లు తెలి పారు. కళ్ళం జయ రామిరెడ్డి పైన కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న వీఆర్ఏలు

వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి-పెదనందిపాడు

గ్రామ రెవెన్యూ సహాయకులను రాత్రి పూట డ్యూటీల నుండి మినహాయించాలని కోరుతూ శనివారం పెదనంది పాడు డిప్యూటీ తహశీల్దారు కోటేశ్వరరావు కు మండల వి.ఆర్.ఎ.లు మెమోరాండం ఇవ్వడం జరిగింది,మండల వి.ఆర్.ఎ.ల సంఘం అధ్యక్షులు షేక్ కాలేషావలి మాట్లాడుతూ వి.ఆర్.ఎ.లకు నెలకు 11 వేలు మాత్రమే జీతం ఇస్తున్నారని అన్నారు, డిసెంబరు 2022 న వి.ఆర్.ఎ.లకు రాత్రిపూట డ్యూటీ వేయరాదని సర్క్యులర్ జారీ చేశారని , గత నెల 21 న రాత్రి డ్యూటీలు వేస్తూ సి.సి.ఎల్.ఎ.జిల్లా కార్యాలయం నుండి మరొక సర్క్యులర్ విడుదల చేశారని అన్నారు,రాత్రి పూట డ్యూటీలు వేయడం జాబ్ కార్డు కు విరుద్ధమని అన్నారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన వి.ఆర్.ఎ.లకు ప్రమోషన్ ఇచ్చి అటెండర్, డ్రైవర్,వి. ఆర్.ఓ.,రికార్డు అసిస్టెంట్, స్వీపర్, వాచ్ మెన్ ఉద్యోగాలలో నియమించాలని, ప్రమోషన్ కోటాని 30 శాతం నుండి 70 శాతానికి పెంచాలని కోరారు, వినతిపత్రం ఇచ్చిన వారిలో కాలేషావలితో పాటు షేక్ ఖాశిం,సి.హెచ్. చంద్ర,టి.రాజు ఉన్నారు.

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE, TENALI
I.P. 85/2022

Between :
Pollapothu Venkata Jaya Krishna Kishore
.... Plaintiff/ Petitioner
Vs
Kosana Nagarjuna and others
.... Defendants / Respondents

ప్రతివాదుల అడ్రస్సులు :
1) Kosana Nagarjuna S/o Not known, between two railwaygates, Marispet, Tenali.
3) Ashok Kumar Jain S/o Not known, Stock Broker, R/o Aaki Achyutha Rao Complex, Opp. Bank of India, Ganganamma pet, Tenali.
5) Majeti Mohana Rao, S/o Not known, Prakash Trading Company Clerk, Ganganamma pet, Tenali.
7) Kalepalli Ramalingeswara Rao, S/o Not known, Fance Business, R/o Jayasree Home needs, Itha Nagar, Tenali.
8) Adigoppala Nagabhushana Rao, S/o Not known, Business, R/o Nagamalleswara Kirana & Cooldrinks, Salt Bazar, Tenali.
12) Lakkireddy Gangireddy S/o Kotireddy, Business, R/o C/o Gopi Krishna Transport, Ganganamma pet, Tenali.
13) Polliboina Gopi, S/o not known, Shop clerk, R/o Ayyappa puram, Balajirao pet, Tenali
17) Nerella Srinivasa Rao, S/o not known, Finance Business, R/o Beside Thulluru A partment Opp. Branch Taluka school, Matam bazaar, Tenali.
18) Nidamanuru Venkata Ratnam S/o not known, Business, C/o Venkateswara Agencies, Pillamarri Vari street, Opp. V Furniture Mall, Ganganammapet, Tenali.

పై నెంబరు I.P. 85/2022 లో రెస్పాండెంట్స్ 1, 3, 5, 7, 8, 12, 13, 17, 18 లు రెస్పాండెంట్స్‌కు కోర్టు ద్వారాను, పోస్టు ద్వారా సరియగు అడ్రస్సుకు సమనులు పంపించినను తీసుకోనందున కోర్టువారు ప్రజాశక్తి పేపరు ద్వారా సమనులు పంపుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ది. 6-8-2024 ఉదయం 10-30 గం.లకు మీరుగాని, స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలియజేయడమైనది. లేనిచో పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 6-8-2024
తెనాలి. ఇట్లు
ది.6-8-2024 **డి.విజయకుమార్, అడ్వకేట్, తెనాలి.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ- ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

నీట్ నెం.10/జె.టి.ఓ./2024-25 **తేది : 03-08-2024**

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధుల క్రింద ఈ దిగువ ఉదహరించిన పనులకు గాను ఈ దిగువ ఉదహరించిన తేదీల యందు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తం పనులు : 02 **అంచనా వ్యయము : రూ.19.87 లక్షలు**

1) టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేది : ది. 04-08-2024 ఉదయం గం.11-00 ని.ల నుండి
2) టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేది : ది. 07-08-2024 ఉదయం గం.11-00 ని.ల వరకు
3) ప్రైస్ బిడ్ తెరచు తేది : ది. 07-08-2024 మధ్యాహ్నం గం.02-00 ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in చూడగలరు.

కమీషనర్,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ.

ఉపాధ్యాయులు కావలెను

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం, గోళ్ళమూడి పాడులోని నాట్కో స్కూల్ ఆఫ్ లెర్నింగ్ - (హిప్పో క్యాంపస్ వారిచే నిర్వహించబడుతున్న) పాఠశాలలో 1 నుండి 5 తరగతులకు సంబంధించి అన్ని సబ్జెక్ట్‌లను బోధించేందుకు అర్హులైన గ్రాడ్యుయేట్ టీచర్స్ కావలెను. చక్కని స్పోకెన్ ఇంగ్లీష్ స్కిల్స్, ఆయా సబ్జెక్టులపై మంచి అవగాహన కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అర్హత, ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెం. **8106800119**

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్. నెం. 34/2017

వాదులు : కూరపాటి సత్యనారాయణ వగైరా
ప్రతివాదులు : కూరపాటి నరసింహారావు వగైరా
13వ ప్రతివాది : వంకాయల మురళీ గోపాలకృష్ణ తండ్రి : పిచ్చయ్య, సాకిన్ : పిడుగురాళ్ళ, పల్నాడుజిల్లా.

పై నెంబరు ప్రతివాదులపై వాదులు పార్టీషన్ నిమిత్తం దావా చేసియుండగా 13వ ప్రతివాదికి పై దావాలో సమన్లు నిమిత్తం ది. 09-08-2024న శ్రీ కోర్టువారు వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదీన 13వ ప్రతివాది స్వయంగా లేదా తన అడ్వకేటు ద్వారా హాజరై తన ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల అతని పరోక్షమందు దావా తీర్మానించబడును.

(బై ఆర్డర్ ఆఫ్ కోర్ట్)
వాయిదా : 09-08-2024

ఎం.ఎల్.నాగారపమ్మ,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ నెం. 9885035446.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జిగారి కోర్టులో
ఐ.ఏ. నెం.2631/2022
ఇన్ ఎ.యస్. నెం.340/2016

బిట్వీన్:
మంచాల ప్రసాదు మరియు ఒకరు ...పిటీషనర్లు/అప్పిలెంట్స్
ఎదిరి
కడియం శేఖర్(డైడ్) మరియు ఇతరులు
....రెస్పాండెంట్లు/ప్రతివాదులు.

టు:
ఆర్-7: పసుపులేటి రవి, C/o.కుకుట్టపల్లి సుజాత, W/o.రోశయ్య, అడ్రస్సు: చెంచుపేట, డొంకరోడ్డు, తెనాలి, గుంటూరుజిల్లా.
ఆర్-8: కడియం ప్రశాంతి
ఆర్-9: కడియం సుశాంతి

ఆర్-8 & ఆర్-9 రెస్పాండెంట్స్ మైనర్స్ అయినందున వారి తరపున మేనత్త అయిన కుకుట్టపలి సుజాత, W/o.రోశయ్య, అడ్రస్సు: చెంచుపేట, డొంకరోడ్డు, తెనాలి, గుంటూరుజిల్లా.

పై నెంబరు పిటీషన్ ఐ.ఎ. నెం.2631/2022రులో 3వ రెస్పాండెంట్ అయిన కడియం రమేష్ వారసుల పిటీషన్ దాఖలు చేయుటలో జరిగిన 1200 రోజుల ఆలస్యమును క్షమించమని దాఖలుచేసిన పిటీషన్‌లో R-7 to R-9 రెస్పాండెం ట్స్‌కు నోటీసు నిమిత్తం వాయిదా **ది.20-08-2024**వ తేదికి వేసియున్నారు. సదరు వాయిదా రోజు **ఉ॥గం॥ 10.30ని॥**లకు పైకోర్టువారి ఎదుట మీరు స్వయముగా గాని, లేదా న్యాయవాది ద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీపరోక్షమున కేసుతీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది. **వాయిదా తేది : 20.08.2024.**

జి. సీతారామి రెడ్డి, పిటీషనర్స్ /అప్పిలెంట్స్ తరపు అడ్వకేట్, గుంటూరు. సెల్ : 9885035785

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జిగారి కోర్టులో
ఐ.ఏ. నెం.2632/2022
ఇన్ ఎ.యస్. నెం.340/2016

బిట్వీన్:
మంచాల ప్రసాదు మరియు ఒకరు ...పిటీషనర్లు/అప్పిలెంట్స్
ఎదిరి
కడియం శేఖర్(డైడ్) మరియు ఇతరులు
....రెస్పాండెంట్లు/ప్రతివాదులు.

టు:
ఆర్-7: పసుపులేటి రవి, C/o.కుకుట్టపల్లి సుజాత, W/o.రోశయ్య, అడ్రస్సు: చెంచుపేట, డొంకరోడ్డు, తెనాలి, గుంటూరుజిల్లా.
ఆర్-8: కడియం ప్రశాంతి
ఆర్-9: కడియం సుశాంతి

ఆర్-8 & ఆర్-9 రెస్పాండెంట్స్ మైనర్స్ అయినందున వారి తరపున మేనత్త అయిన కుకుట్టపలి సుజాత, W/o.రోశయ్య, అడ్రస్సు: చెంచుపేట, డొంకరోడ్డు, తెనాలి, గుంటూరుజిల్లా.

పై నెంబరు పిటీషన్ ఐ.ఎ. నెం.2632/2022రులో to set a side the abatment order against 3rd రెస్పాండెంట్ నిమిత్తం దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో R-7 to R-9 రెస్పాండెం ట్స్‌కు నోటీసు నిమిత్తం వాయిదా **ది.20-08-2024**వ తేదికి వేసియున్నారు. సదరు వాయిదా రోజు **ఉ॥గం॥ 10.30ని॥**లకు పైకోర్టువారి ఎదుట మీరు స్వయముగా గాని, లేదా న్యాయవాది ద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీపరోక్షమున కేసు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
వాయిదా తేది : 20.08.2024.

జి. సీతారామి రెడ్డి, పిటీషనర్స్ /అప్పిలెంట్స్ తరపు అడ్వకేట్, గుంటూరు. సెల్ : 9885035785

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జిగారి కోర్టులో
ఐ.ఏ. నెం.2633/2022
ఇన్ ఎ.యస్. నెం.340/2016

బిట్వీన్:
మంచాల ప్రసాదు మరియు ఒకరు ...పిటీషనర్లు/అప్పిలెంట్స్
ఎదిరి
కడియం శేఖర్(డైడ్) మరియు ఇతరులు
....రెస్పాండెంట్లు/ప్రతివాదులు.

టు:
ఆర్-7: పసుపులేటి రవి, C/o.కుకుట్టపల్లి సుజాత, W/o.రోశయ్య, అడ్రస్సు: చెంచుపేట, డొంకరోడ్డు, తెనాలి, గుంటూరుజిల్లా.
ఆర్-8: కడియం ప్రశాంతి
ఆర్-9: కడియం సుశాంతి

ఆర్-8 & ఆర్-9 రెస్పాండెంట్స్ మైనర్స్ అయినందున వారి తరపున మేనత్త అయిన కుకుట్టపలి సుజాత, W/o.రోశయ్య, అడ్రస్సు: చెంచుపేట, డొంకరోడ్డు, తెనాలి, గుంటూరుజిల్లా.

పై నెంబరు పిటీషన్ ఐ.ఎ. నెం.2633/2022రులో 3వ రెస్పాండెంట్ అయిన కడియం రమేష్ వారసులను చేర్చు నిమిత్తం పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో R-7 to R-9 రెస్పాండెంట్స్‌కు నోటీసు నిమిత్తం వాయిదా **ది.20-08-2024**వ తేదికి వేసియున్నారు. సదరు వాయిదా రోజు **ఉ॥గం॥ 10.30ని॥**లకు పైకోర్టువారి ఎదుట మీరు స్వయముగా గాని, లేదా న్యాయవాది ద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీపరోక్షమున కేసు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
వాయిదా తేది : 20.08.2024.

జి. సీతారామి రెడ్డి, పిటీషనర్స్ /అప్పిలెంట్స్ తరపు అడ్వకేట్, గుంటూరు. సెల్ : 9885035785

పేపరు ప్రకటన
మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, తెనాలి నందు
క్రెడిటార్ ఐ.పి. నెం. 48/2023

బిట్వీన్ :
గోపాళం శ్రీమన్నారాయణ ... పిటీషనరు
వర్సెస్
సోమరౌతు శ్రీనివాసరావు అండ్‌వగైరా... రెస్పాండెంట్లు

టు :
ఆర్-2 : సోమరౌతు వెంకటేశ్వరరావు, తండ్రి : ధనుంజయరావు, డోర్ నెం. 9-1-53, 1వ లైన్, శ్యామలానగర్, గుంటూరు పోస్టు, గుంటూరుజిల్లా.

పై నెంబరు పిటీషనులో 2వ రెస్పాండెంటు కోర్టువారు పంపించిన నోటీసులు తీసుకొనక తిప్పి పంపుచున్నందున, కోర్టువారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు చేసి యున్నారు. కావున. పై పిటీషనులో 2వ రెస్పాండెంటు ది. 16-8-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టు నందు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరు కావలెను. లేనియెడల మీకు పరోక్షముగా పై నెంబరు పిటీషను తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 16-8-2024

జి.ఎస్.నాగేశ్వరరావు,
పిటీషనరు తరపు న్యాయవాది,
తెనాలి. సెల్: 9703759523

విద్యార్థులకు పుస్తకాలు,బ్యాగ్ లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కళాశాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివద్ధికి కషి చేస్తానని సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. అచ్చంపేట రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పుస్తకాలు బ్యాగ్ లు శని వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. .

పెదకూరపాడులో ఎక్స్ ప్రెస్ రైళ్ళు ఆపాలి

అభ్యుదయ రచయితల సంఘం

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు రైల్వేస్టేషన్లో పలనాడు ఎక్స్ ప్రెస్ రైలు, ప్యాసింజర్ రైళ్ల ఆపాలని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి కె శరత్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతికి సుమారు 30కిలోమీటర్లు, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బౌద్ధక్షేత్రమైన అమరావతి ఉందన్నారు. 14 కిలోమీటర్ల సమీపంలో పెద కూరపాడు రైల్వే స్టేషన్ ఉందని వీరందరికీ రాకపోకలకు అనుకూలంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో పెద్ద నియోజకవర్గం పెద్దకూరపాడు అయినా సికింద్రాబాద్ వైపు వెళ్ళే, అటునుండి వచ్చే ఏ ఒక్క పాసింజరు, ఎక్స్ ప్రెస్ రైలుకూ హాల్టు లేదన్నారు. గతంలో హాల్ట్ ఉన్న రేపల్లె - సికింద్రాబాద్, సికింద్రాబాద్ - రేపల్లె పాసింజర్ రైళ్ళ హాల్టును కూడా కరోనా అనంతరం ఎత్తివేశారు.కేవలం గుంటూరు- మాచర్ల, విజయవాడ- మాచర్ల పాసింజరు రైళ్ళు ఉదయం, సాయంత్రం మాత్రమే ఈ స్టేషన్ లో ఆగుతున్నాయన్నారు. పెద్దకూరపాడు స్టేషన్ కు గతంలో ఉన్న హాల్టును ఎత్తివేయడం అత్యంత దారుణమన్నారు. నర్సరావుపేట పార్లమేంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు సికింద్రాబాద్ లోని దక్షిణ మధ్య రైల్వే జి ఎం అరుణ్ కుమార్ జైన్ కు జులై 12న ఇచ్చిన వినతిపత్రంలోనూ పెదకూరపాడు రైల్వే స్టేషన్లో సికింద్రాబాద్ రైళ్ళకు హాల్ట్ ఇవ్వాలని పేర్కొన్నారు. వారి వినతినీ ఉన్నత అధికారులు పరిగణలోనికి తీసుకొని రైళ్ల ఆపాలని కోరారు.

ముందస్తు స్నేహితుల దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల పట్టణంలోని కష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ముందస్తు స్నేహితుల దినోత్సవ వేడుకలు శని వారం జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్నేహితుల దినోత్సవ వేడుకల్లో పాఠశాల చిన్నారులు పాల్గొని, ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండులు కట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్

హనుమంతరావు, యాజమాన్యం వారు శ్రీధర్ గుప్తా, సదాశివరాజు, హరీష్ చంద్రలు మాట్లాడుతూ అన్నింటికంటే పవిత్రమైన బంధం స్నేహబంధమని, మనదేశంతో బాటు అమెరికాతో సహా చాలా దేశాలు ఆగస్టు మెదటి ఆదివారం స్నేహితుల దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు.

ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులపై వేధింపులు ఆపండి

- తొలగించిన సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలి
- ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చిరు ఉద్యోగులైన మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ సిబ్బంది సక్రమంగా పనిచేయకపోతే మందలించాలని, అయినా తీరు మారకపోతే ప్రేమ పూర్వక మందలింపుగా ఒక దెబ్బ వీపు మీదైనా కొట్టండి గానీ రాజకీయ జోక్యంతో కార్మికుల పొట్ట మాత్రం కొట్టకండి అని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ అధికారులను ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రాజకీయ జోక్యంతో తొలగించిన ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో కలిసి మున్సిపల్ అతిథి గృహంలో మున్సిపల్ కమిషనర్ సి.రవి చంద్రా రెడ్డికి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీఓ పి.సరోజిని కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిలార్ మసూద్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా కేంద్రం నరస రావుపేట పురపాలక సంఘం పరిధిలో ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న 50 మందికి పైగా సిబ్బందిని గత నెల 31 నుండి విధులకు రావద్దని అధికారులు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని వారి స్థానంలో అధికార పార్టీకి చెందిన అనుయాయులను ఉద్యోగాలు కట్టబెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా ఉద్యోగం నుండి తొలగించడం

ఆర్డీఓ పి.సరోజినికి వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

తగదని అన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ఇదే తరహా రాజకీయ వైధింపులకు పాల్పడితే యూనియన్ ఆధ్వర్యంలో పోరాటం చేసి ఏ ఒక్క కార్మికుడిని కూడా తొలగించకుండా అడ్డుకున్నామని గుర్తుచేశారు. టిడిపి నాయకులు తమ అనుయాయులకు ఉద్యోగాలు కట్టబెట్టాలని అనుకుంటే పెరిగిన పట్టణీకరణ, జనాభా నేపథ్యంలో కొత్తగా సిబ్బందిని నియమిస్తే తమకు అభ్యంతరం లేదని ఇప్పటికే విధుల్లో ఉన్న సిబ్బందిని తొలగిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

తొలగించిన 50 మంది ఉద్యోగులను కేవలం ఉద్యోగస్తులుగా కాకుండా వారిని 50 కుటుంబాలుగా భావించి ఆదు కోవాలని కోరారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబును సమస్య పరిష్కరించాలని యూనియన్ నాయకులు కోరగా తొలగింపులు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని తమ పార్టీకి చెందిన వారికి ఉద్యోగాలు ఇచ్చేందుకు తప్పదని అనడం ఆయన స్థాయికి తగదన్నారు. ఇప్పటికైనా ఇంజనీరింగ్ విభాగం సిబ్బందిపై వేధింపులు ఆపకపోతే సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఇంజనీరింగ్ విభాగం సిబ్బందికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి సాల్మన్ సంఘీభావం తెలిపారు. ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది కోసం చేసే పోరాటంలో తాము భాగస్వాములం అవుతామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నరసరావుపేట పురపాలక సంఘం ఇంజనీరింగ్ సిబ్బంది యూనియన్ అధ్యక్షులు అల్లా బక్షు నాయకులు మల్లయ్య, యోహాన్ తదితరులు పాల్గొన్నారు..

కేరళ తుపాను బాధితుల కోసం విరాళాల సేకరణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కేరళ రాష్ట్రంలో వాయనాడ్ లో గత కొద్ది రోజుల క్రితం సంభవించన తుఫాన్ బీభత్సంలో తీవ్రంగా నష్టపోయిన బాధితుల కోసం చిలకలూరి పేట సిపిఎం పట్టణా కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వరద బాధిత ఫండ్స్‌ను శనివారం వసూలు చేశారు. స్థానిక పండరీ పురంలో రేంసోవా లైన్‌లోని సిపిఎం కార్యాలయం వద్ద నుంచి బయలుదేరి ఎంఆర్‌టి సెంటర్ మీదుగా చౌత్రా సెంటర్, గడియారం స్తంభం సెంటర్,కళామందిర్ సెంటర్, ధర్మచలివేంద్రం సెంటర్, ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్. హైస్కూల్ మీదుగా ఎం.ఆర్.టి సెంటర్ వరకు ఉన్న వ్యాపార సంస్థలను, ప్రజలను విరాళాలు అడుగుతూ ముందుకు సాగారు. శనివారం ఒక్క రోజే రూ.19,240 విరాళంగా అం దాయి. కార్యక్రమంలో టి.ప్రతాప్ రెడ్డి,ఎం.విల్సన్, ఐద్వా చిలకలూరిపేట

చిలకలూరిపేటలో విరాళాల సేకరణకు వెళుతున్న సిపిఎం నాయకులు

పట్టణాధ్యక్షురాలు పి.భారతి బి.కొటా నాయక్, ఐద్వా మహిళ సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు దుర్గా బాయ్,ఎసమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపూరి గోపాలరావు

ఆటో వర్కర్ల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-వినుకొండ

ఆటో వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పల్నాడు జిల్లా రైతు సంఘం నాయకులు ఏపూరి గోపాలరావు డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ షేక్ కరీముల్లా అధ్యక్షతన ఆటో డ్రైవర్ల సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ పెరిగిన డీజిల్, పెట్రోల్ ధరలతో ఆటో డ్రైవర్ల జీవనం దుర్భరంగా మారిందని అన్నారు. ట్రాఫిక్ సమస్యతో పట్టణంలోని ప్రధాన సెంటర్లలో ఆటోలను నిలవడం లేదని ఆరోపించారు. ఉపాధి కోసం చాలామంది యువకులు ఆటో వర్కర్లుగా మారుతున్నారని చెప్పారు. దీనివల్ల పట్టణాల్లో ఆటోల సంఖ్య పెరిగింది అని చెప్పారు. పెరుగుతున్న ఆటోలకు అనుగుణంగా ప్రధాన సెంటర్లలో ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా ఆటో స్టాండ్లను అధికారులు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు టౌన్ కార్యదర్శి ఎ.ఆంజనేయులు, రత్నబాబు, సిఐటియు పట్టణ గౌరవాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి సమగ్ర నివేదికలు అందజేయాలి

సమీక్షా సమావేశంలో కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 5 న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు సచివాలయంలో నిర్వహించనున్న జిల్లా కలెక్టర్ల సమావేశానికి పల్నాడు జిల్లాకు సబంధించి అన్ని శాఖలు తమ తమ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి సమగ్ర నివేదికలు కూలకుషంగా అందజేయాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం నరసరావుపేట కలెక్టరేట్ లో జిల్లా అదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ముఖ్య మంత్రి సమీక్షా సమావేశానికి అవరమైన వివరాలను శాఖల వారీగా ఎలా పొందు పరచాలో దిశా నిర్దేశం చేశారు. తొలుత ప్రాధాన్యతా రంగాలు, సంక్షేమ, హౌసింగ్, వాటర్ రీసోర్సేస్ ,విద్యా శాఖ, ఇరిగేషన్,పౌర సరఫరాల శాఖ, మైక్రో ఇరిగేషన్,మేజర్ ఇరిగేషన్, యం.జి.యన్.ఆర్.ఈ.జి.యస్ తదితర శాఖల వివరాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనుండి రావలసిన నిధులు అనుమతులకు సంబందించి పల్నాడు జిల్లా అభివద్ధి కై ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. హౌసింగ్ శాఖలో నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంక్షేమ వసతి గహాలలో ప్రాధాన్యతా పరంగా మంచి నీటి వసతి, మరుగుదొడ్లు, నిరంతరం విధ్యుత్ సరఫరా, మంచాలు, బెడ్ షీట్ల కొనుగోలు చేయాలని సంబందిత అధికారులకు సూచించారు.నాగార్జున సాగర్ జలాశయంలో నీటి నిల్వ, రైన్ ఫాల్ డేటా అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో ఏయే పంటలు ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారో వివరాలు పొందుపరచాలన్నారు.సమీక్షలో జిల్లా రెవిన్యూ అధికారి కె.వినాయకం పాల్గొన్నారు.

సార్వత్రిక విద్యా పీఠం అడ్మిషన్లు ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం (దూర విద్యా విధానం) ద్వారా 2024-25 ఏడాదికి సంబందించి పదవతరగతి, ఇంటర్మీడియట్ కోర్సులలో అడ్మిషన్స్ ప్రారంబ కరపత్రాలను, వాల్‌పోస్టర్లను కలెక్టర్ పి. అరుణ్ బాబు శనివారం నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి వినతి

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు మాచర్ల ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి వినతిపత్రం అందజేశారు. వెలగపూడి సచివాలయంలో సిఎం ను ఎమ్మెల్యే కలిశారు. నియోజకవర్గంలో సమస్యలను చంద్ర బాబుకు వివరించారు. జరగాల్సిన అభివృద్ధిని వివరించి అందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ మేరకు సిఎంకు వినతిపత్రం అందజేశారు.

అఖిలభారత ప్రజా రవాణా సంస్థల క్రీడా పోటీలకు

వర్సిటీలో రాష్ట్ర స్థాయి క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో అఖిలభారత ప్రజా రవాణా సంస్థల క్రీడా ప్రోటీలకు రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపికలు శనివారం జరిగాయి. సెప్టెంబర్‌లో పోటీలను నిర్వహిస్తారు. నాలుగు జోన్ల నుండి 133 మంది ఏపీఎస్ఆర్టీసీ క్రీడాకారులు 13 కేటగిరీలకు 69 మందిని ఎంపిక చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) కె.ఎస్ బ్రహ్మానంద రెడ్డి ఎంపికల పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సిబ్బంది విధి నిర్వహణలో అనేకరకాలైన వత్తిడి ఎదుర్కొంటారని ఆటవిడుపుగా ఇలాంటి పోటీల నిర్వహించడం వలన ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తవని పేర్కొన్నారు. మంచి ఆహారపు అలవాట్ల వలన జీవన విధానం మరింత మెరుగు పడుతుందని సూచించారు. క్రీడల్లో గెలుపు ముఖ్యం కాదని పోటీల్లో ప్రతి క్రీడాకారుడు తమ సామర్థ్యం మేరకు ఉత్తమ ఫలితం కోసం ఆరాటపడాలని ఆటను ఎంజాయ్ చేయాలన్నారు. మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయని క్రీడాకారులు గెలుపోవటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. ఈ ఎంపికల్లో 100, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు పందాలు, షాట్ పుట్, జావలిన్, డిస్క్ తో, లాంగ్ జంప్ వంటి 13 విభాగాల్లో అన్ని కేటగిరీల ఉద్యోగులు పాల్గొని వారి ప్రతిభను చూపినట్లు పేర్కొన్నారు. ఈ ఎంపికల నిర్వహణకు యూనివర్సిటీలో అనుమతి ఇచ్చినందుకు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావుకు, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్సన్, క్రీడా విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ పి పి ఎస్ పాల్ కుమార్, కోచ్ కృష్ణమోహన్ లకు

ఏపీఎస్ఆర్టీసీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఫైనల్స్‌కు ఎంపికైన విజేతలు

100 మీటర్ల పురుషుల కేటగిరిలో కె రాంబాబు (సింహాచలం డిపో) ప్రథమ, ఎస్ ప్రసాదరావు (ఆర్టీసీహెడ్ కానిస్టేబుల్) ద్వితీయ, విశాఖ డిపోకు చెందిన కె ఎ కుమార్ తృతీయ స్థానం సాధించారని తెలిపారు. 200మీటర్ల విభాగంలో ఓ. నవీన్, ఓ. సుమంత్, పి. ధనుంజయ్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. మహిళా కేటగిరీలో 200 మీటర్ల పరుగు పందెం భాగంలో జె .ఝాన్సీ (మధురవాడ డిపో)ప్రథమ, డోన్ డిపోకు చెందిన సి. విజయలక్ష్మి ద్వితీయ, సింహాచలం డిపోకు చెందిన వి.రత్నం తృతీయ స్థానంలో నిలిచారన్నారు. 100 మీటర్ల విభాగంలో పి. నాగలక్ష్మి, ఆర్. సౌగంది, పి. స్వాతి మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఆఫీసర్ స్థాయి కేటగిరిలో (50 సంవత్సరాల పైన) 400 మీటర్ల ఫాస్ట్ నడక విభాగంలో బి. సామ్రాజ్యం (హెడ్ ఆఫీస్) మొదటి స్థానంలో నిలువగా హెడ్ ఆఫీస్ నుంచి టీ. శోభ మంజరి ద్వితీయ స్థానంలో, సిహెచ్ సునీత తృతీయ స్థానంలో నిలిచారు. సూపర్వైజర్ కేటగిరీలో (50 సంవత్సరాల లోపు) 100 మీటర్ల ఫాస్ట్ నడక విభాగంలో ఏ. మంజుల (కడప డిపో) ప్రథమ, మదనపల్లి 2 డిపో జె. ఆర్ గీత ద్వితీయ, నెల్లూరు డిపోకు చెందిన ఆర్ఎస్బీ లక్ష్మీ తృతీయ స్థానంలో నిలిచారన్నారు. మూడు స్థానాల్లో గెలుపొందిన మొత్తం 63 మంది క్రీడాకారులను ఎంపిక చేసి విశాఖపట్నంలో సెప్టెంబర్‌లో జరిగే అఖిలభారత పోటీలకు పంపనున్నట్లు ఎంపికల నిర్వాహకులు సుధాకర్ తెలిపారు.

కేరళ వరద బాధితులకు విరాళాలు సేకరణ

ప్రజాశక్తి-తాడేపల్లి : కేరళ వరద బాధితుల సహాయార్థం శనివారం సిపిఎం ఆధ్వర్యాన విరాళాలు సేకరించారు. తాడేపల్లి సిపిఎం కార్యాలయం నుంచి నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు జరిగిన కార్యక్రమంలో ప్రజలు స్పందించి రూ.6,540 అందజేశారు. ఆదివారం సుందరయ్యనగర్ ప్రాంతంలో విరాళాలు సేకరిస్తామని పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కేరళ వయన్నాడు జిల్లా ప్రజలకు ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ఆర్థిక సాయం అందజే యాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.కరుణా కరరావు, జి.సుబ్బారెడ్డి, వి.దుర్గారావు, ఎ.శౌరిబ ర్తులం, కె.మేరి, దుర్గారావు, ఫిరోజ్‌ఖాన్, వి.శాస్త్రి, రామ కృష్ణారెడ్డి, ఎల్.సత్యం, ప్రభాకర్, కె.కొండబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని : పెదకాకానిలో కేరళ వరద బాధి తులకు విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై నేతాజీ, నన్నపనేని శివాజీ, కే సత్యనారాయణ జి రాజా రమేష్ బి బాబురావు పాల్గొన్నారు.

కాజలో

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మండలంలోని కాజ గ్రామంలో శనివారం మొత్తం రూ.18300ల విరాళాలు వసూలు చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, మంగళగిరి మండల నాయకులు టి. ప్రసాద్ రెడ్డి ,ఏ .సాంబి రెడ్డి, బి.సత్యమారెడ్డి ,మాధవరెడ్డి ,పాలేటి అప్పారావు, బి. పే రెడ్డి, కే .గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెదకాకానిలో

తాడేపల్లిలో

మహిళలకు ఉపయోగపడే విధంగా డ్వాక్రా నిబంధనలు రూపొందించాలి : ఐద్వా

ప్రజాశక్తి-తాడేపల్లి

అధికారుల వేధింపులు లేకుండా మహిళలకు ఉపయోగపడే విధంగా డ్వాక్రా నిబంధనలు రూపొందించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి.శ్రీనివాసకుమారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో ఐద్వా పట్టణ అధ్యక్షురాలు దొంతిరెడ్డి విజయలక్ష్మి అధ్యక్షతన డ్వాక్రా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసకుమారి మాట్లాడుతూ పొదుపు డబ్బులు, అంతర్గత రుణాలు ఉపయోగించుకునేందుకు ప్రోత్సహించాలని, అధికారులు ఎటువంటి అభ్యంతరాలు పెట్టకూడదని సూచించారు. రుణాల మంజూరు సమయంలో బలవంతంగా ఇన్సురెన్స్, డిపాజిట్లు కట్టిస్తున్న బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సభ్యుల అంగీకారంతో డిపాజిట్లు కట్టించుకుంటే అందుకు సంబంధించిన బాండ్లు వెంటనే అందించాలన్నారు. లోను చెల్లించిన ప్రతి గ్రూపుకు బ్యాంకు లోను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మెప్మా, సెర్ప్ తదితర అధికారుల అనవసర పెత్తనం ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.10 లక్షల వరకు లోన్లు మంజూరు చేయాలని కోరారు. అవినీతికి పాల్పడుతున్న ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏ గ్రూపుకు సంబంధించిన పుస్తకాలు ఆ గ్రూపు దగ్గరే ఉండాలన్నారు. మైక్రో ఫైనాన్స్, స్పందన, పోస్టల్ బ్యాంక్ తదితర పేర్లతో పేదల అవసరాలను ఆసరాగా తీసుకుని పెట్టుబడి పెట్టి ప్రజల మూలుగులను పీల్చి పిప్పి చేస్తున్నారని విమర్శించారు. మహిళలు, డ్వాక్రా సంఘాల సమస్యలపై త్వరలో సర్వే నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్.గిరిజ, కె.ఉషారాణి, సుధ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నీటి శాంపిల్స్ క్రమం తప్పకుండా తీయాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

తాగునీటి సరఫరా సమయంలో శ్యాంపిల్స్ తప్పనిసరిగా తీయాలని, ఎక్కడైనా కలుషిత నీటి సరఫరా జరిగితే యుద్ధప్రాదిపదికన చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ (ఎఫ్ఏసి) ఎస్.హరికృష్ణ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశం చారు. శనివారం సిడిఎంఎ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సచివాలయ ఎమినిటి కార్యదర్శులు ప్రతిరోజూ త్రాగునీటి సరఫరా సమయంలో తప్పనిసరిగా శ్యాంపిల్స్ తీయాలన్నారు. ఎక్కడైనా త్రాగునీరు కలుషితం అయినట్లు గుర్తిస్తే యుద్ధప్రాతిపదిన చర్యలు తీసుకోవాలని, తాగునీటి కాలుష్యంపై అందే ఫిర్యాదులను అధిక ప్రాధనత్యతో పరిష్కరించాలని స్పష్టం చేశారు. అన్నక్యాంటిన్లు, డ్రైన్లలో పూడికతీత, చెత్త సేకరణ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ, ఎస్.ఈ.ఎం.శ్యాంసుందర్, ఎంహెచ్ఓ మధుసూదన్, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ హరికృష్ణ

కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నగర కమిషనర్ (ఎఫ్ఏసి) ఎస్.హరికష్ణ అధికారులను ఆదేశించారు. శనివారం డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, మేనేజర్ ప్రసాద్‌తో కలిసి జిఎంసి ప్రధాన కార్యాలయాన్ని, పార్కింగ్ పనులను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.పరిశుభ్రత విషయంలో ఇతర కార్యాలయాలకు జిఎంసిని ఆదర్శంగా ఉంచాలన్నారు. అన్ని విభాగాల్లో వినియోగంలో లేని వస్తువుల వివరాలను విభాగాధిపతి సమక్షంలో రిపోర్ట్ చేసి, వాటిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

5న కోర్టు విధులు బహిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

న్యాయవాదులపై తప్పుడు కేసులు బనాయించటాన్ని నిరశిస్తూ ఈనెల 5వ తేదీన జిల్లాలోని న్యాయవాదులు విధులకు గైర్హాజరు కావాలని జిల్లా బార్ అసోసియేషన్స్ ఫెడరేషన్ తీర్మానించింది. ఈ మేరకు జిల్లా బార్ అసోసియేషన్ ఫెడరేషన్ ఛైర్మన్ కాసు వెంకటరెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో మంగళగిరి అడ్వకేట్ జి.గవాస్కర్, గుంటూరు అడ్వకేట్ బి.నాగరాజుపై తప్పుడు కేసులు బనాయించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. సమావేశంలో అన్ని బార్ అసోసియేషన్స్ అధ్యక్షులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

కోల్డ్‌స్టోరేజ్ అగ్నిప్రమాద బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని శుభం మహేశ్వరి ఓల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత రైతుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం జాతీయ రహదారి వద్ద ఉన్న ప్రజాసంఘాల కార్యాలయంలో అగ్ని ప్రమాద పసుపు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని పసుపు రైతుల సంఘం నాయకులు ములకా శివ సాంబి రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఈ సంవత్సరం జనవరి 19న దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 360 మంది పసుపు రైతుల లక్ష నాలుగువేల బస్తాలు అగ్నికి ఆహుత య్యాయని అన్నారు. బాధిత రైతులకు న్యాయం చేయాలని గత ఆరు నెలలుగా అనేక పోరాటాలు ఆందోళనలు చేశామని అన్నారు. గత నెల జూలై 10న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెం నాయుడు, వేమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సమక్షంలో కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం, ప్రభుత్వ అధికారులు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బందం చర్చల ఫలితంగా, క్వింటాకు రూ.7000 చెల్లిస్తామని ఒప్పందం చేశారని అన్నారు. జరిగిన ఒప్పందాన్ని వెంటనే అమలు చేసి, కోల్డ్ స్టోరేజ్ ప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ పసుపు రైతుల సంఘం డిమాండ్ చేస్తుందని వారు అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం సూర్యనా రాయణ, ఆంధ్రప్రదేశ్ పసుపు రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకరరావు, కన్వీనర్ వేములపల్లి వెంకటరామయ్య, కే రామస్వామి పాల్గొన్నారు.

శిక్షణ పొందిన అభ్యర్థులతో రవికాంత్, తదితరులు

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్టీసి హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 15వ బ్యాచ్ అభ్యర్థులకు గుంటూరు జిల్లా ప్రజా రవాణా అధికారి యం.రవికాంత్ శనివారం సర్టిఫికెట్లు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్‌కు సంబంధించి పలు సూచనలు చేశారు. రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని, డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడరాదని, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలన్నారు.కార్యక్రమమునలో డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపల్ యస్.కె.అబ్దుల్ సలామ్ మాట్లాడుతూ 16వ బ్యాచ్‌కు ప్రవేశాలు జరుగుతున్నాయని, ఆసక్తి ఉన్న దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గుంటూరు-1 డిపో మేనేజర్ యం.వి.యస్.రామకృష్ణారావు పాల్గొన్నారు.

'స్టాప్ డయేరియా'పై అవగాహన

ప్రజాశక్తి-వినుకొండ

మండలం విఠం రాజు పల్లి గ్రామపంచాయతిలోఎస్సీ కాలనీలోని ఎంపీపీ స్కూలు విద్యార్థినీ విద్యార్థులకు 'స్టాప్ డయేరియా' పై శనివారం అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ప్రభాకరరావు మాట్లాడారు. అంగన్వాడి టీచర్స్ తల్లి దండ్రులకు వివరించాలని వ్యాధి గురించి పిల్లలు జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాలేశ్వర నాయక్, ఏఎన్ఎం అమల, అంగ న్వాడి వర్కర్ ఆశ వర్కర్స్ కోటేశ్వరమ్మ లీలమ్మ పాల్గొన్నారు

మాజీ చైర్మన్ యెలినేడి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

మాజీ మున్సిపల్ చైర్మన్ యెలినేడి రామస్వామి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని రామస్వామి చేత కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ ను రామస్వామిని ఘనంగా సత్కరించారు.

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి-మాచర్ల

పట్టణ శివారు కాలనీలలో అవసరమైన ప్రాంతాలలో విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ఎడిఇ రామయ్యకు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కొమెర దుర్గారావు, బండ్ల శ్రీనివాసరావులు వివరించారు. ఎడిఇ రామయ్యను ఆయన కార్యాలయంలో కలిసి ఆజాద్నగర్, ఎరుకల కాలనీలో విద్యుత్ స్థంభాలు లేక వీధి దీపాలు ఏర్పాటు చేయలేకపోతున్నట్లు నాయకులు ఎడిఇకి వివరించారు. పేద ప్రజల ఇబ్బందులను గమనంలోకి తీసుకోని ఆయా ప్రాంతాలలో తక్షణం స్పందించి విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. వీరి వెంట నాయకులు జక్కా నరసింహరావు, తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘ నాయకులు షేక్ జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

పోలీస్స్టేషన్లో రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి-యడ్లపాడు

సాధారణ బదిలీల్లో భాగంగా రూరల్ సిఐ గా బాధ్యతలు చేపట్టిన సుబ్బానాయుడు యడ్లపాడు స్టేషన్ కు వచ్చిన సందర్భంగా ఇన్చార్జి ఎస్ఐ బాలకృష్ణ, సిబ్బంది స్వాగతం పలికారు. స్టేషన్లో రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. స్టేషన్ కు వచ్చే వారితో స్నేహపూర్వకంగా ఉండాలని సిబ్బందికి చెప్పారు. విలేకరులతో మాట్లాడారు.

తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి మూలం

ప్రజాశక్తి -పెదకూరపాడు

తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి మూలమని పెదకూరపాడు ఎనిమిదవ సెంటర్ అంగన్వాడీ టీచర్ స్రవంతి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు భాగంగా స్రవంతి ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యుల సలహాలతో ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అప్పుడు మాత్రమే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు

ప్రజాశక్తి -అచ్చంపేట

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కేసుల నమోదు చేస్తామంటూ అచ్చంపేట సీఐ వెంకటప్రసాద్ హెచ్చరించారు శనివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అచ్చంపేట మెయిన్ రోడ్ లో ట్రాఫిక్ సమస్య , ద్విచక్ర వాహనదారులు నెంబర్ ప్లేట్లు లేకపోయినా యువకులు ముగ్గురు కలిసి ప్రయాణం చేసిన మద్యం తాగి వాహనం నడిపిన వారిపై కేసులుంటాయన్నారు ముఖ్యంగా యువకులు యు టీజింగ్ పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు

మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్

మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఒకటొవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్). పి.ప్రియదర్శిని విద్యార్థులకు సూచించారు. సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార కమిటీ ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణంలోని శ్రీ బాబా గురుదేవ్ కళాశాల లో మాదకద్రవ్యాల (యాంటి డ్రగ్స్) పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి విద్యార్థులకు .ఎన్.డి.పి.ఎస్ చట్టం గురించి వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో డ్రగ్స్ వినియోగించాలని పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముందుగా ప్యానల్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు న్యాయ విజ్ఞాన సదస్సు యొక్క ఆవశ్యకత ను గురించి తెలియజేశారు. సత్తెనపల్లి పట్టణ సి. ఐ. పి.శ్రీనివాసరావు డ్రగ్స్ సరఫరా మరియు అమ్మకం గురించి విద్యార్థులకు సమాచారం తెలిస్తే వాటిని ముందుగా పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థులు ,చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో , ఎస్ఐ సంధ్యారాణి, ప్యానెల్ న్యాయవాది, బి.ఎల్.కోటేశ్వరరావు కళాశాల ప్రిన్సిపాల్ దార్ల మాధవి, పారా లీగల్ వాలంటీర్లు గోపాల్,కోట బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వినుకొండ

వినుకొండ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు శనివారం న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈరోజు న్యాయ విజ్ఞాన సదస్సు ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి ఎం.మహతి పాల్గొని ప్రసంగించారు. విద్యార్థిని విద్యార్థులు మాదకద్రవ్యాలు వలన హాని జరుగుతుందని నివారణ చర్యలు తీసుకొనకపోతే జీవితం పాడవుతుందని అలానే చట్టాలపై అవగాహన గురించి కార్యక్రమంలో ప్రసంగించారు.

మాదక ద్రవ్యాల వినియోగం పై అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి పి.ప్రియదర్శిని

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నరేంద్ర రె డ్డి ఆధ్వర్యంలో శనివారం నాడు ఉచిత మె డికల్ వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి నరేంద ర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ల సహకారంతో పురుషోత్త పట్నం లోను తో, సుగాలి కాలనీలోనూ ఉచ్చిత మెడికల్ క్యాంపులు (వైద్య శిబిరాలు) గిరిజనుల కోసం నిర్వహించామన్నారు.

ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలి

వార్డు సచివాలయాలను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

క్షేత్ర స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ సేవ లు అందించేది గ్రామ, వార్డు సచివా లయాలేనని శాసన సభ్యులు ప్రత్తిపా టి పుల్లారావు శనివారం నాడు అన్నారు. పట్టణ పరిధిలో 26,27,28, 29 వార్డులకు సంబంధించిన 17,18, 19,20 వ సచివాలయాలను శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. సచివాలయ సిబ్బంది వివరాలు, వా రు అందించే సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ సచివాలయంలో ఉన్న సిబ్బంది అంకితభావంతో పని చేస్తే వార్డులలో సమస్యలు త్వరితగతిన పరిష్కార మవుతాయన్నారు. పట్టణంలో శాని టేషన్, తాగు నీటి సరఫరా, వీధి దీపాలు,దోమలు లేకుండా చర్యలు, ఆక్రమణల తొలగింపు, అనధికార లే అవుట్ ల నియంత్రణ వంటి పలు అంశాలను ప్రథమ ప్రాధామ్యాలుగా పెట్టుకుని ముందుకు వెళుతున్నామని,ఈ అంశాలు అన్నీ విజయవంతం గా అమలు చేయాలంటే సచివా లయ ఉద్యోగులు మరింత మెరుగైన పని తీరును ప్రదర్శించాలన్నారు.

దేవీ కుటుంబానికి న్యాయం చేయాలి

మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

ప్రజాశక్తి- వినుకొండ

మండలంలోని ఏనుగుపాలెం గ్రామానికి చెందిన చింతల దేవి (30) రెండు నెలల క్రితం హత్యకు గురైందని అందుకు కారకులైన నిందితులను కఠినంగా శిక్షించి దేవి కుటుంబానికి న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు డిమాండ్ చేశారు. శనివారం వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివాహిత దేవి గేదెలు కాసేందుకు వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తులు ఆమెను అత్యాచారం చేసి, హత్య చేశారని అన్నారు. ఆమె భర్త శ్రీను తన భార్యను దారుణంగా హత్య చేశారని నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని, ల్యాబ్ నుండి రిపోర్ట్స్ వచ్చాక చర్యలు తీసుకుంటామని చెప్పిన పోలీసులు ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు వచ్చి పది రోజులు గడుస్తున్నా నేటికీ చర్యలు తీసుకోలేదని వివరించారు. హత్యకు గురైన దేవి భర్త శ్రీను తన వద్దకు వచ్చి గోడును విలపించుకున్నాడని ఆయన వివరించారు. దేవిని హత్య చేసిన నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేస్తూ, దేవి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. వైసిపి నాయకులు కార్యకర్తలపై దాడులు పెరిగాయని బొల్లా బ్రహ్మనాయుడుఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన దాడుల్లో గాయపడిన, నష్టపోయిన బాధితుల పైనే తిరిగి అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు.

ఉద్రిక్తతకు దారి తీసిన షాపు వివాదం కొలిక్కి

షాపు తొలగించిన మున్సిపల్ అధికారులు

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో ఉద్రిక్తతకు దారి తీసిన ఓ షాపు వివాదం కొలిక్కి వచ్చింది. ఎట్టకేలకు అది మున్సిపల్ స్థలంగా నిర్ధారించి, అధికారులు షాపును తొలగించారు. వివరాలలోకి వెళితే పట్టణంలోని నందుల పేట జెండా చెట్టు శివారు ఎన్టీఆర్ విగ్రహం వద్ద శ్రీహరి జనరల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్ ఉంది. అయితే షాపు నిర్మాణం కొంత మున్సిపల్ స్థలంలో, మరికొంత స్థానికులను బెదిరించి ఆక్రమించిన స్థలంలో నిర్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపధ్యంలో స్థానికులు కొందరు మున్సిపల్ అధికారులకు షాపు తొలగించాల్సిందిగా కొద్ది రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. దానిపై మున్సిపల్ అధికారులు షాపు నిర్వాహకుడు నరేంద్ర కుమార్ ను షాపు తొలగించాల్సిందిగా కోరారు. ఈ నేపధ్యంలో నరేంద్రకుమార్ కోర్టును ఆశ్రయించి స్టేటస్ కో పొందారు. అయితే గత నెల 12 స్థానికులు కొందరు నరేంద్ర కుమార్ షాపు ముందు ఆందోళన చేశారు. స్టేటస్ కో పై గత నెల 25న విచా రణ. జరుగనున్న నేపధ్యంలో మున్సి పల్ అధికారులు కూడా తగిన ఆధారాలతో కోర్టును ఆశ్రయించారు. చివరికి కోర్టు నుంచి ఆ స్థలం పురపాలక సంఘానికి చెందినదిగా నిర్ధారించడంతో పోలీస్ బందోబస్తు మధ్య శనివారం అధికారులు షాపు తొలగించారు. పురపాలక సంఘానికి చెందిన స్థలమని ఆక్రమణలు నేరమంటూ బోర్డును ఏర్పాటు చేశారు. ఘర్ష ణలకు తావు లేకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

షాపును తొలగించి అధికారులు ఏర్పాటు చేసిన బోర్డ్

మరో నాల్గు రోజుల్లో తాగునీటి పైపు లైను పనులు పూర్తి

మున్సిపల్ డిఇ మధుసూధన్రావు

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల పట్టణ ప్రజలకు త్రాగు నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన పైపు లైను హైవే రహదారి పనులలో భాగంగా తాత్కాలికంగా తొలిగించటం జరిగిందని, మరో 4 రోజులలో తిరిగి చేస్తున్న పైపు లైను పనులు పూర్తి ఆవుతాయని మున్సిపల్ డిఇ మధుసూధన్రావు అన్నారు. డిఇ మధుసూధన్రావు విలేఖరులతో మాట్లాడుతూ నాగార్జునసాగర్ కుడికాలువకు నీటి విడుదల జరుగుతున్నందున మరో పైపు లైను ద్వారా త్రాగునీరు మున్సిపల్ రిజర్వాయర్కు సరఫరా జరుగుతున్నట్లు వివరించారు. ఉన్న రెండు పైపు లైన్లలో ఒక పైపు లైను రిపేరులో ఉన్నట్లు తెలిపారు. మరోక పైపు లైను ద్వారా రిజర్వాయర్కు నీటి సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు. త్రాగునీటి రిజర్వాయర్లో ఎటువంటి వ్యర్థాలు కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోన్నామని వివరించారు. మున్సిపల్ రిజర్వాయర్ నుండి పట్టణానికి సరఫరా చేసే త్రాగునీరు ప్యూరిఫికేషన్ సక్రమంగా జరుగుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ దేవళ్ళ వెంకటదాసు, ఎఇ, ఇతర సిబ్బంది సద రు పైపు లైను నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

పోరాటాల ద్వారానే ఫలితాలు

ప్రజాశక్తి -పెదకూరపాడు

30 సంవత్సరాల పోరాటానికి ఫలితం దక్కిందని ఎస్సీ వర్గీకరణను ఉమ్మడి రాష్ట్రానికి చంద్రబాబు నాడు సీఎంగా ఉన్నప్పుడే చేశారని నరసరావుపేట పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పాటిబండ్ల బాలయ్య శనివారం అన్నారు.వర్గీకరణ ను హర్షిస్తూ పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ,ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, వర్గీకరణ ఆద్యుడు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మందకృష్ణ మాదిగ ప్రారంభించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే టిడిపి మద్దతిచ్చిందన్నారు. వర్గీకరణ అంశంకై ఆసుల బాసిన దళిత బిడ్డల ఆత్మ శాంతికి మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నేతలు కంచర్ల సుధాకర్,పాటిబండ్ల శివయ్య, తాళ్లూరు రమేష్,సారే కుక్క నాగేశ్వరరావు,చంటి తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో ర్యాలీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ర్యాలీలో పాల్గొన్న టిడిపి కౌన్సిలర్ అరుణ

తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించాలని 27వ వార్డు కౌన్సిలర్ బోయపాటి అరుణ అన్నారు. స్థానిక పాండురంగపేట అంగన్వాడి కార్యాలయంలో గర్భిణీలు, బాలింతలతో నిర్వహిఁచిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ముర్రుపాలు సేవించిన నవజాత శిశువుల్లో వ్యాధినిరోధకాలు అధికంగా పెంపొందుతుతాయని అన్నారు. తల్లిపాలు బిడ్డలకు తొలి వ్యాధినిరోధక టీకా అన్నారు. పుట్టినప్పటినుంచి గరిష్టంగా రెండేళ్ల పాటు తల్లిపాలు తాగిన చిన్నారు ల్లో వ్యాధి నిరోధకాలు సంవద్ధిగా ఉంటాయని ఎఎన్ఎం సునీత అన్నారు. అనంతరం 27వ వార్డులో అంగన్వాడీలు, బాలింతలు, గర్భిణీలు, ఆశ వర్కర్లతో కలసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీలు చంద్రకళ, పద్మ పాల్గొన్నారు.

కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి -పొన్నూరు : పురపాలక సంఘం పరిధిలోని 24, 27 వార్డుల మధ్య గల భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మార్గులో ఉన్న అతి పురాతన కల్వర్టుకు రంధ్రం పడి తరచూ వాహనదారులు, పాదాచారులు పలు ప్రమాదాలు కు గురవుతున్నారు. ఈ రహదారిపై వివిధ విద్యాసంస్థల స్కూల్ బస్సులు, కార్లు నిత్యం అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. గత కొన్ని రోజుల క్రితం శిథిలావస్థలో ఉన్న కల్వర్టుకు మధ్యలో అతిపెద్ద రంధ్రం ఏర్పడడంతో ఆ కల్వర్టుపై వాహనాల రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉంటుంది. స్థానిక మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు చొరవ తీసుకుని అతి పెద్ద ప్రమాదాలు జరగకముందే కల్వర్టుకు పడిన రంధ్రాన్ని మరమ్మతులు చేసి ప్రమాదాలను నివారించాలని స్థానిక 24, 25, 26, 27, 28 వార్డుల ప్రజలు కోరుతున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎం .మేకల లక్ష్మీ నారాయణ

వందశాతం విద్యార్థులు మధ్యాహ్నభోజనం చేయాలి

ప్రధానోపాధ్యాయులదే బాధ్యత : ఎంఇఒ

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులచే భోజనం తినిపించే బాధ్యత పాఠశాల ప్రధాన ఉపాధ్యా యులపై ఉంటుందని తెనాలి ఎంఈఒ-1 మేకల లక్ష్మీనారా యణ అన్నారు. మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రైమరి, యుపి, ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యా యుల సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డు మాంటిస్సోరి పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఒ లు మేకల లక్ష్మి నారాయణ, వి జయంతి బాబు ముఖ్య అతిథిలుగా పాల్గున్నారు. తొలుత లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాఠశాల విద్యా కమిషనర్ ఆదేశానుసారం ఉపాధ్యాయులు యుడైస్ లాగిన్ ద్వారా పాఠశాలల ముఖ్యమైన సమాచారాన్ని పొందుపరచాలని అన్నారు. త్వరలో నిర్వహించబోయే స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. అలాగే మధ్యాహ్నబడి భోజనం పథకం ద్వారా భోజనాన్ని వందశాతం విద్యార్థులతో తినిపించేలా చేయాలన్నారు. విద్యార్థుల ఎన్రోల్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులుకు సూచించారు. అనంతరం ఎంఈఒ-2 వి విజయంతి బాబు మాట్లాడుతూ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలకు తరగతి వారీగా సభ్యులు ఎన్నిక జరగాలని తెలిపారు. ప్రతి తరగతి నుండి కనీసం ముగ్గురు సభ్యులు ఉండేలాగా ఎన్నుకోవాలన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్, కోఆప్షన్ సభ్యులు, ఎక్స్ ఆఫీసియో సభ్యులు ఎన్నిక జరగాలన్నారు. ఎన్నికలకు తల్లిదండ్రులు తప్పక హాజరు కావాలన్నారు. ఆగస్ట్ 8న పాఠశాల ఆవరణలోనే యాజమాన్య కమిటి ఎన్నికలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు సూచిం చారు. సమీక్ష సమావేశంలో టి సీతారామయ్య, జి శివ పార్వతి, ఎం నాగేశ్వరరావు ఎన్ అనూరాధ, పి సరళ, మండలంలో ప్రైమరీ, యుపి, హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా వనరుల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోరంపూడిలో కెఎల్‌యు విద్యార్థుల పరిశీలన

ప్రజాశక్తి దుగ్గిరాల

గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులో ఉన్న వనరులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోనేరు లక్ష్మయ్య వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామస్తులను కోరారు. మండలంలోని మోరంపూడి గ్రామంలో ఎంపీపీ ఎస్ పాఠశాల ఆవరణలో శనివారం గ్రామానికి సంబంధించిన మ్యాపును రూపొందించి గ్రామంలో ఉన్న వనరలను గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంకు నుండి రుణాలు పొందే విధానం, ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోవటంతో పాటు వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునికరణను వివరించారు. గ్రామంలో ఉన్న పంట భూములు బంజరు భూములు, ఏ భూమిలో ఏ పంట వేస్తే ఎక్కువ ఆదాయం వస్తుందో తెలిపారు. పొలం పనులు లేని రోజుల్లో అదనపు ఆదాయ వనరుల గురించి తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలతో ఎక్కువ ఆదాయం పొందవచ్చని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఒడి బాలకృష్ణ, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు అభినందనలు తెలిపిన హీరా ఇస్లామిక్ స్కూలు నిర్వాహకులు

ప్రజాశక్తి మంగళగిరి

ఎంటిఎంసి కమిషనర్ ఆలిం భాషాను శనివారం మంగళగిరి పట్టణంలో గల హిరా ఇస్లామిక్ స్కూల్ హీర మదరసా నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అలీ భాష ఖాన్, ప్రిన్సిపాల్ తమ్మినేని రామలక్ష్మి , వైస్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న నాయకులు

సిరిపురం లేఅవుట్ పరిశీలనలో తహశీల్దార్ తదితరులు

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండలంలోని తుమ్మపూడి గ్రామంలో వైరల్ జ్వరాలు ప్రబలటంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినది. శనివారం 133 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా నాలుగు కేసులు నమోదయ్యాయని మండల వైద్యాధికారి ఇజాస్ అబ్దుల్ రహమాన్ తెలిపారు. మూడు షిఫ్టులుగా క్రమం తప్పకుండా వైద్య శిబిరాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. జ్వరాలతో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. తెనాలి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఈ అన్నపూర్ణ శనివారం వైద్య శిబిరానికి వచ్చి పరిశీలించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇందిరా ఎంపీడీవో బి భార్గవి వైద్య మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి మంగళగిరి : మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా దుగ్గిరాలలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 60 మంది మహిళలకు శనివారం ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. 61వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 60 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి టి జానకిదేవి, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మాజీ జడ్పీటీసీ యాళ్ల జయలక్ష్మి, తోట భూలక్ష్మి, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీని పరిశీలించిన తహశీల్దార్

ప్రజాశక్తి తెనాలి

జగనన్న కాలనీలలో నివేశన స్థలాలు, ఇంటి పట్టాల విషయంలో ప్రజల నుంచి వచ్చిన వినతులపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమక్షంలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్న నేపద్యంలో లేఅవుట్లను తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9:30 గంటలకు పెదరావూరు, మూడు గంటలకు సిరిపురం, సాయంత్రం ఐదు గంటలకు కొల్లిపర మండలం దావులూరు లేఔట్లలో సదస్సు జరుగుతుందన్నారు. లబ్ధిదారులు, సమస్యలు ఎదుర్కొంటున్న బాధితులు సదుస్సులో పాల్గొనా లన్నారు. కార్యక్రమంలో మంత్రి ఓఎస్డీ యేసు రత్నం, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇనుప కంచె మధ్యలో ఉన్న బోరు పంపు

బోరుపంపు చుట్టూ ఇనుపకంచెను తొలగించాలి

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని రెండో వార్డు కొత్తపేట రాజుగారి బావి, బోరు చుట్టు గత పాలకులు ఇనుప వలయంలో బంధించి వేశారు. గతంలో రక్షణ వలయం లేకపోవడంతో అడపాదడపా కొందరు దూకి ఆత్మహత్య చేసుకునేవారు. దీనితో మున్సిపల్ అధికారులు బావి చుట్టూ ఇనుప వలయంతో కంచె వేశారు. తరువాత బావి ముందు వేల రూపాయలు ఖర్చుపెట్టి మంచినీటి బోరు వేశారు. అయితే గత ప్రజా ప్రతినిధి, అధికారులు ప్రజలకు ఉపయోగపడని విధంగా ఇనుప వలయంతో బంధించి వేయటం విమర్శలకు తావిస్తోంది. ప్రజా ధనం వధా అయిందని ఈ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. బావి చుట్టూ వలయం నిర్మించి ప్రజలకు ఉపయోగపడే బోరు చుట్టూ వలయాన్ని తొలగించాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.

దుర్గమ్మకు ఆషాడ సారే

ప్రజాశక్తి-మంగళగిరి

పాత మంగళగిరి దుర్గా నగర్ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం రాత్రి ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని స్థానిక మన్నెం వారి వీధికి చెందిన మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, శ్రీమతి అనిత దంపతులు ఆధ్వర్యంలో అమ్మవారికి ఆషాడ సారే సమర్పించారు. అనంతరం మన్నెం దంపతులు మహిళా భక్తులకు పసుపు, కుంకుమ, తాంబూలాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్త బందం ప్రతినిధులు తలశీల జయలక్ష్మి, ఆలూరి వాసంతి, కారంపూడి ఓంకార మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణంలో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి తెనాలి

పేదల గహ నిర్మాణానికి సంబంధించి నాణ్యత లోపాలపై చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం కార్యాలయంలో శనివారం మీడియాతో నాయకులు మాట్లాడారు. గత ప్రభుత్వంలో ప్రజాప్రతి నిధులు, అధికారులు కుమ్మక్కై జగనన్న కాలనీల్లో గహ నిర్మాణాలలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారన్నారు. నాయకులే కాంట్రాక్టర్లుగా మారి, నాణ్యతకు తిలోద కాలిచ్చారని, అధికారులు కూడా ప్రేక్షకులుగానే మిగిలిపోయారన్నారు. లబ్ధిదారుల ఖాతాలలో సొమ్మును వారికి తెలియకుండా దోచేశారని, తమ సంఘం సభ్యులకు కూడా కొందరికి ఇదే అనుభవం ఎదురైందన్నారు. కూటమి ప్రభుత్వం ఈ అవినీతిపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం నిర్వహించే సదస్సులో లబ్ధిదారులు పాల్గొనాలన్నారు. సమావేశంలో సంఘం అధ్యక్షులు దర్శి శివ కోటేశ్వరరావు సిపిఎం నాయకులు కె బాబు ప్రసాద్, నాయకులు ఎన్ కమల్ సుకుమార్, ఆర్ఎస్ శంకరరావు, అబ్దుల్ ఆరిఫ్, అబ్రహం లింకన్, కె వాసుదేవ నాయుడు పాల్గొన్నారు.

కందుల రత్నంకు పిహెచ్‌డి ప్రధానం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డాక్టర్ అంబేద్కర్ చైర్‌లో పరిశోధన చేసినందుకు కందుల రత్నంకు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. సుధాకర్ శనివారం తెలిపారు. కందుల రత్నం ఇంపాక్ట్ అఫ్ పాలసీస్ అండ్ ప్రోగ్రామ్స్ ఆన్ లివింగ్ కండిషన్స్ ఆఫ్ అగ్రికల్చరల్ లేబర్ ఏ కేస్ స్టడీ ఇన్ గుంటూరు డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. డాక్టర్ కె.సోమశేఖర్ పరిశోధన పర్యవేక్షణలో జరిగిన ఈ పరిశోధనకు పిహెచ్‌డి ప్రధానం చేయడం జరిగిందని సుధాకర్ వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన కందుల రత్నంకు విభాగాధిపతి ఆచార్య వై. అశోక్ కుమార్, అధ్యాపకులు, సహచర పరిశోధకులు అభినందనలు తెలియజేశారు.

చలపతిలో ముగిసిన విద్యావైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు

ప్రొఫెసర్ కృష్ణకు జ్ఞాపిక అందచేస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో రెండ్రోజులపాటు నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శనివారం ముగిసింది. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా గుంటూరు ఆచార్య నాగార్జునా యూని వర్సిటీ జువాలజీ విభాగం ప్రొఫెసర్ పి.వి.కృష్ణ, నారాయణ విద్యా సంస్థల డీన్ డి.శ్రీనివాసరావు, నారాయణ కాలేజి జువాలజీ అధ్యాపకులు డాక్టర్ సాయి రామ్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్ర మానికి కళాశాల సెక్రెటరీ వై.సుజిత్‌కుమార్ అధ్యక్షత వహించారు. ప్రొఫెసర్ కృష్ణ మాట్లాడుతూ సైన్స్ రంగంలో ఫార్మసీ విద్యకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మారుతున్న టెక్నాలజీ సహాయంతో ఫార్మసీ రంగంలో ఎన్నో అద్భుతాలను సృష్టించి, కొత్త కొత్త ఔషధాలను కను గొనే బాధ్యత ఫార్మసీ విద్యార్థులపై ఉందని చెప్పారు. సకల సౌకర్యాలతో అధునాతన ప్రయోగ పరికరాలతో కూడిన ప్రయోగశాలలు, ఆహ్లాదకరమైన పచ్చని వాతావరణంలో విద్యార్థులకు స్ఫూర్తి నిచ్చే విధంగా చలపతి ఫార్మసీ కాలేజి ఉందని కొనియాడారు. ఈ ప్రదర్శనలో యాక్సిలరేటెడ్ స్టెబిలిటీ స్టడీస్, ఔషధ విసర్జన, కంపార్ట్‌మెంట్ మోడల్స్, ప్లాంట్ టిష్యూకల్చర్, ట్విన్స్ ఆఫ్ ఆర్గానిక్ కెమిస్ట్రీ, దిబ్లూప్రింట్ ఆఫ్ లైఫ్, ఇండికేట్స్, ఫోర్టిఫైడ్ టెస్టింగ్ తదితర నమూనాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు : తమ కళాశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు అందించడమే తమ లక్ష్యమని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరం నూతన బ్యాచ్ విద్యార్థులకు శనివారం తరగతులు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఇందులో ఇంజినీరింగ్ విద్య, ఉద్యోగ అవకాశాలు, అంకుర పరిశ్రమల స్థాపన, నూతన ఆవిష్కరణలు, మేధాశక్తి మెరుగుదల, నైతిక అంశాలు , సామాజికసేవ, మానవ సంబంధాలు వాటి విలువలు, ఆరోగ్య సంరక్షణ వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గీతాలాపన, సాంస్కృతిక నత్యం, రంగోలి, ఫేస్ పెయింటింగ్, చిత్రలేఖనం, ఫోటోగ్రఫీ వంటి వివిధ పోటీలు నిర్వహించి, ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉన్నత విద్యా ప్రమాణాలతో కూడిన బోధనతోపాటు, నిపుణుల పర్యవేక్షణలో విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహించడం ద్వారానే తమ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి సహకారం : కేంద్ర మంత్రి పెమ్మసాని

స్థాయి సంఘ సభ్యులుగా నూతన ఎమ్మెల్యేలు, ఎంపిలు ఏకగ్రీవంగా ఎన్నిక

మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి నిధుల మంజూరుకు తనవంతు కృషి చేస్తానని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. అసెంబ్లీ, పార్లమెం ట్‌కు జరిగిన ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపిలను జిల్లా పరిషత్ స్థాయి సంఘాల్లో ఎన్నుకు నేందుకు శనివారం ప్రత్యేక జెడ్పీ సర్వసభ్య సమావేశం సమావేశం నిర్వహిం చారు. సమావేశంలో పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు, పలువురు ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా వినియోగించు కోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో కేంద్రం 2.5 లక్షల ఇళ్లు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం 75 వేల ఇళ్లే మంజూరు చేసిందన్నారు. గృహ నిర్మాణానికి ఎపికి సంబంధించి రూ.800 కోట్లు కేంద్రం వద్ద ఉన్నాయని, నిర్మించిన గృహాలకు యుసిలు అందచేస్తే మిగిలిన నిధులు విడుదల అవుతాయన్నారు. రాబోయే కాలంలో 10 నుండి 15 లక్షల ఇళునిర్మించుకునే అవకాశం ఉందని చెప్పారు. పిజిఎంజిఎస్‌వై కింద రోడ్ల నిర్మాణానికి, ఉపాధి హామీని సమర్థ వంతంగా వినియోగించుకోవాటానికి కృషి చేయాలని కోరారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా మాట్లాడుతూ గత ప్రభుత్వం స్థానిక సంస్థలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. జెడ్పీ ప్రభుత్వం నుండి రావాల్సిన రూ.100 కోట్లు నిధులు విడుదల చేయాలని అనేక సార్లు గత ముఖ్యమంత్రిని కలిసి లేఖలు ఇచ్చినా పట్టించు కోలేదన్నారు. నిధులు లేకపోవటంతో జెడ్పిటిసిలు, ఛైర్ పర్సన్ పదవులు గత ప్రభుత్వ హయాంలో అలంకారప్రాయంగా మారన్నా యన్నారు. నూతన ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందనే నమ్మకం ఉందన్నారు. అలాగే 60 ఏళ్ల క్రితం నిర్మించిన జెడ్పీ భవనం శిధిలావస్థకు చేరిందన్నారు. నూతన భవనం కోసం రూ.11 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు అందిస్తే నిధులు విడుదల కాలేదని, ఆర్థిక శాఖ వద్దే పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పెచ్చులు ఊడి ఉద్యోగులు భయాందోళనతో పనిచేస్తున్నా రన్నారు. కావున నిధులు విడుదల చేయించి, నూతన భవనం నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యేలు, మంత్రులను కోరారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు రాబట్టటంలో కలిసి కట్టు గా ముందుకు వెళదామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటికి సమా న ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా ఇస్తున్న బియ్యం పక్కదారి పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ రూ.155 కోట్ల విలువైన 53వేల మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యం పట్టుకున్నట్లు చెప్పారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ జనరల్ బాడీ సమావేశంలో ప్రస్తుతం విద్య, వైద్యం, వ్యవసాయ సీజన్ అయినందున ఆయా అంశాలను చర్చిస్తే బాగుం టుందని అన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలుతున్నాయని, విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యిందని, ఖరీఫ్ సీజన్ కూడా ప్రారంభం అయ్యిందన్నారు. కావున త్వరలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించాలని కోరారు. గుంటూరు చానల్ పర్చూరు వరకూ విస్తరించటానికి భూసేక రణకు నోటిఫికేషన్ విడుదల అయ్యిందని, అయితే అందుకు అవసరమైన రూ.120 కోట్లు విడుదలకు కృషి చేయాలని మంత్రి పెమ్మ సానిని కోరారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జెడ్పీ నిరాదరణకు గురైందని, కూటమి ప్రభుత్వ సారథ్యంలో స్థానిక సంస్థలను బలోపేతం అవుతాయని అన్నారు. జగనన్న కాలనీల్లో 5-10 శాతం కూడా ఇళ్లు పూర్తికాలేదని, కానీ లెవలింగ్ పేరుతో కోట్లు నిధులు మింగేశారని విమర్శిం చారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన లేఅవుట్స్‌లో బాగున్న వాటిని కొనసాగించాలని, తద్వారా ప్రభుత్వ ధనం వృధాకాకుండా చూడాలని కోరారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పల్నాడు ప్రాంతానికి, ముఖ్యంగా మాచర్ల నియోజకవర్గానికి జెడ్పీ నిధుల కేటాయింపులో వివక్షత జరిగిందన్నారు. కూతవేటు దూరంలో సాగర్ ఉన్నా మాచర్లలో నీరు లేదన్నారు. వెనుకబడిన పల్నాడుకు ఇప్పటికైనా న్యాయం చేయాలని కోరారు. నర్సరావుపే ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ నర్సరావుపేటలో ఆగిన జగనన్న కాలనీలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, అలాగే రాజీవ్ గృహ కల్పలో 6వేల ఇళ్ల గృహాల నిర్మాణం ఆగి పోయిందని, పూర్తి చేయటానికి సహకరిం చాలని కోరారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ సభ నిర్వహణలో ఒక విధానం లేదని, మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ సమావేశంలో సీరియస్‌నెస్ లేదని, కలెక్టర్లు, ఎమ్మెల్యేలు అందరూ హాజరు కాలేదన్నారు. వచ్చే సమా వేశం నాటికైనా సరి చేయాల్సిన అవసరం ఉంద న్నారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లా డుతూ జల్‌జీవన్ మిషన్‌ను సమర్థవంతంగా వినియోగించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో జెడ్పీ సిఇఒ వసంత రాయుడు, డిప్యూటి సిఇఒ మోహనరావు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు పాల్గొన్నారు.

అమరావతి అభివృద్ధిపై వేగంగా అడుగులు

వీక్షణం

గత ఐదేళ్లుగా ఎటువంటి అభివృద్ధి లేకుండా నిర్వీర్యంగా మారిన రాజధాని అమ రావతి అభివృద్ధికి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. సిఎం చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించకముందే అమరావతిపై దృష్టి పెట్టారు. సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాజధాని అమరావతి గ్రామా లను సందర్శించారు. 2019కి ముందు నిర్మిం చిన వివిధ నిర్మాణాలను పరిశీలించి వీటిని పూర్తి చేసేందుకు కార్యచరణను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు ఈ భవనాలను ఏమేరకు వినియోగిం చుకోవచ్చో పరిశీలించేందుకు హైదరాబాద్, చైన్నై ప్రాంతాల నుంచి ఐఐటి నిపుణులను రప్పించారు. గత రెండు రోజులుగా నిపుణుల బృందం రాజధాని గ్రామాల్లో పర్యటించింది. ఐఎఎస్,ఐపిఎస్ అధికారులు,ప్రభుత్వ ఉద్యోగులు, ఎమ్మెల్యేల క్వార్టర్లుకు సంబం ధించిన బహుళ అంతస్తుల సముదాయాలతో పాటు పునాది దశలో ఉన్న రాజధాని శాశ్వత పరిపాలన కాంప్లెక్సు నిర్మాణ పనులను నిపుణుల బృందం పరిశీలించింది. వీటి నాణ్యతపై ఇంకా ఒక అంచనాకు రాకపోయినా వీటిలో కొన్నింటిని తిరిగి పునాది దశ నుంచి పునర్ నిర్మించడం మేలనే అభిప్రాయం నిపుణుల బృందం పరోక్షంగా వ్యక్తం చేసింది. ఎక్కువ కాలం నీటిలో నాని ఉన్న వాటిని తిరిగి మరొక ప్రాంతంలో నిర్మించడం మేలని వారు అభిప్రాయపడినట్టు తెలుస్తోంది. మిగతా బహుళ అంతస్తుల సముదాయాలు యథా తథంగా కొన్ని మరమ్మతులు చేసి వినియో గంలోకి తెచ్చుకోవచ్చునని చెబుతున్నారు. అలాగే రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు కేటాయించిన ప్లాట్లు ఉన్న ప్రాంతాలను శుభ్రపరిచి ఎవరి ప్లాటు ఎక్కడ ఉందో స్పష్టంగా తెలుసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేగాక సిఆర్‌డిఏ చట్టంలో పేరొన్న విధంగా అభివృద్ధి చేసిన ప్లాట్లను తమకు త్వరగా ఇవ్వాలని రైతులు కోరు తున్నారు. ఈదిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అలాగే సిఆర్‌డిఏ పరిధిని తిరిగి పునరుద్ధరిస్తూ ప్రభుత్వం శుక్రవారం నిర్ణయం తీసుకుంది. 2015లో ఇచ్చిన జీవో నెంబర్ 207 ప్రకారం 8,352 చదరపు కిలోమీటర్ల పరిధిలోనే సీఆర్డీయే ఉంటుందని నిర్ణయించారు. మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు గతంలో ఉన్న మరో ఆరు గ్రామాలను రాజధాని పరిధిలోకి తీసుకువస్తూ సిఆర్‌డిఏ సమావేశంలో సిఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా 2015లో జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం ప్రకారం ఏయే ప్రాంతాలు సిఆర్‌డిఏలో ఉన్నాయో వీటిని యథాతథంగా కొనసాగిం చాలని అధికారులను ఆదేశించారు. రెండు ఏళ్ల క్రితం సిఆర్‌డిఏ పరిధిలో ఉన్న పెదకూరపాడు నియోజ కవర్గంలోని ఐదు మండలాలు, సత్తెనపల్లి మండలం, సత్తెనపల్లి మునిసిపాలిటీ, యడ్లపాడు, రాజుపాలెం మండలంను తిరిగి సిఆర్‌డిఏ పరిధిలోకి తెచ్చారు. వేమూరు, అమృతలూరు మండలాలను సిఆర్‌డిఏలోకి తేవాలని నిర్ణయం తీసుకున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నాలుగు లైన్లుగా కరకట్ట రోడ్డు విస్తరణ చేపట్టనున్నారు. రాజధాని అభివృద్ధికి హైదారాబాద్‌లో ఉన్న కార్పొరేట్ ఆస్పత్రులను, ఇతర ప్రభుత్వ రంగసంస్థలను తక్షణం అమ రావతికి రప్పించగలిగితే అభివృద్ధి వేగవంతం అవుతుందని పలువురు అధికారులు ఇప్పటికే సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. రాజధాని పరిసర మండలాలు, మంగళగిరి మునిసిపాలిటీ కలిపి ఒక మెగా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నుంచి అధిక నిధులు వస్తాయని చెబుతున్నారు. ఇప్పటికే కేంద్రం నుంచి రూ.15 వేల కోట్ల రుణం పొందేందుకు అంగీకారం పొందారు. అలాగే పలు రాష్ట్ర స్థాయి కార్యాలయాలను, కేంద్ర ప్రభుత్వ సంస్థలను 29 గ్రామాల పరిధిలోనే ఉండేలా చూడాలని అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదిత దశలో ఉన్న మెట్రో రైలు ఏర్పాటు సాధ్యా సాధ్యాలపై కూడా దృష్టి సారించాలని యోచిస్తు న్నారు. ఈమేరకు మెట్రో రైలు సంస్థ ఎండిగా రామకృష్ణారెడ్డిని తిరిగి నియమించారు. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌గా లక్ష్మీపార్థసారధి భాస్కర్ తిరిగి నియమితులయ్యారు. అమరావతి రైల్వే లైను ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ప్రత్యేక రైల్వే లైన్‌కు సంబంధించి భూ సేకరణకు నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. విజయవాడ, గుంటూరు రైల్వే లైన్లతో రాజధాని అమరావతికి కనెక్టివిటీ కోసం ప్రతిపాదించిన ఈ కొత్త రైల్వే లైన్ 2017-18లో మంజూరు చేశారు. రూ.2600 కోట్ల అంచనాలతో ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం-అమరావతి- నంబూరు మధ్య 56.53 కిలోమీటర్ల మేర డబ్బులు లైన్, అమరావతి- పెదకూరపాడు మధ్య 24 కిలోమీటర్ల సింగల్ లైన్, సత్తెనపల్లి - నరసరావుపేట మధ్య 25 కిలోమీటర్ల సింగిల్ లైన్ కలిపి మొత్తం 106 కిలోమీటర్ల మేర కొత్త లైన్ కు ఆమోదం తెలిపారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

(ఎ.వి.డి.శర్మ)